భారతదేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది..!




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ సమీక్షలో ఎమ్మెల్యే కోరం కనకయ్య




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 20 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 18 జనవరి 2025



# స్కిల్ వర్సిటీకి టెక్నికల్ సహకారం

- సింగపూర్ యూనివర్సిటీతో ఎంఓయూ
- సిఎం రేవంత్ సమక్షంలో కీలక ఒప్పందం

**హైదరాబాద్,జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) సంస్థతో ఎంఓయు కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్‌ల సమక్షంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ శుక్రవారం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. సింగపూర్ ఐటీఈ పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా.. పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణను ఇస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫ్యూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో వివరాలు 2లో

# దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు చర్యలు

- జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టి
- భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025' ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గ్రీన్ టెక్నాలజీ, ఈవీలు, హైడ్రోజన్ ఇంధనం, జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టిసారిస్తోందన్నారు. దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్ టాటా, ఒసాము సుజుకీ భారతదేశ ఆటో రంగం వృద్ధికి.. మధ్యతరగతి ప్రజల కలను నెరవేర్చడానికి ఎంతో సహకారం అందించారని అన్నారు. భారత్ పెట్టుబడులకు స్వర్గధామమని.. మొబిలిటీ రంగంలో తమ భవిష్యత్తును రూపొందించుకోవాలని చూస్తున్న ప్రతీ పెట్టుబడిదారుడికి భారతదేశం అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తుందని అన్నారు. 'భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025'ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. పెరుగుతున్న మధ్యతరగతి, వేగవంతమైన పట్టణీకరణ, సరసమైన వాహనాలు భారతదేశంలో ఆటో రంగాన్ని ముందుకు తీసుకువెళుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, వీరు వాహనాలను కొనుగోలు చేయాలనుకుంటున్నారని ప్రధాని మోదీ చెప్పారు. ఈవీలను వివరాలు 2లో

# ఆరు గ్యారెంటీలని.. అర గ్యారెంటీ అమలు

- సర్పంచ్ ఎన్నికల్లో ఎక్కడిక్కడ నిలదీయండి
- బాకీలు అడిగినట్లుగా కాంగ్రెస్ నేతలను అడగండి
- తులం బంగారం సహా హామీలపై ప్రశ్నించండి
- చేవెళ్లలో ఉప ఎన్నిక రావడం ఖాయం
- హామీలను అమలు చేసేదాకా నిలదీస్తూనే ఉంటా
- షాబాద్ బిఆర్ఎస్ రైతు ధర్నా సభలో కెటిఆర్




# మా మేనిఫెస్టోను కాపీ కొట్టారు

- బిజెపి సంకల్ప్ పాత్రపై కేజ్రీవాల్ విమర్శలు

**న్యూఢిల్లీ,జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో 'సంకల్ప్ పాత్ర-1'పై ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. బీజేపీ ఇచ్చిన హామీలు 'ఆమ్ ఆద్మీ పార్టీ' నుంచి కాపీ కొట్టారని, తమ పార్టీ ఎంచుకున్న మార్గాన్నే వాళ్లు అనుసరించేటప్పుడు ఏమాత్రం విజన్ లేని బీజేపీని ఎందుకు ఎన్నుకోవాలని ఆయన ప్రశ్నించారు. బీజేపీ 'సంకల్ప పాత్ర'ను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శుక్రవారం విడుదల చేశారు. మహిళలకు ప్రతినెలా రూ. 2,500 ఆర్థిక సాయం, గ్యాస్



సిలెండర్లపై రూ. 500 సబ్సిడీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు. ఢిల్లీలో ఆప్ సర్కార్ అమలు చేస్తున్న పథకాలన్నింటినీ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. దీనిపై కేజ్రీవాల్ నిశిత విమర్శలు చేశారు. 'కేజ్రీవాల్ తరహాలోనే ఉచితాలు ఇస్తామంటూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఈరోజు ప్రకటించారు. నేను ఒకటే అడుగుతున్నాను. వివరాలు 2లో

# నేరేడ్‌మెట్ పరిధిలో డ్రగ్స్ స్వాధీనం

- నిందితులు రాజస్థాన్‌కు చెందిన వారుగా గుర్తింపు
- రాచకొండ కమిషనరేట్ సీపీ సుధీర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,17 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అంతరాష్ట్ర నిందితులను అరెస్టు చేశారు. నిందితుల నుంచి 190 గ్రాముల హెరాయిన్, ద్విచక్రవాహనం, మొబైల్స్ సహా ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ. 23 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. మీడియాకు రాచకొండ కమిషనరేట్ సీపీ సుధీర్ బాబు వివరాలు తెలిపారు. వివరాలు 2లో

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- పారదర్శకంగా గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపిక
- త్వరలో సర్వేయర్ల, గ్రామాధికారుల నియామకం
- రెవెన్యూ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిర మ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర పక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి ,రెండవ విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాలలో



రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వివరాలు 2లో




# పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు

- కొత్త కార్డులను 26 నుంచి ఇవ్వబోతున్నాం
- విపక్షాల దుష్ప్రచారం నమ్మకండి
- మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

# మను బాకర్, గుకేశ్‌లకు ఖేల్ రత్న పురస్కారాలు



**హైదరాబాద్,జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ క్రీడా పురస్కారాల ప్రదానోత్సవం శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము క్రీడాకారులకు అవార్డులను ప్రదానం చేశారు. 2024 ఏడాదికి గాను మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్రత్న అవార్డులతో అర్జున, ద్రోణాచార్య తదితర అవార్డులను కూడా రాష్ట్రపతి అందజేశారు. పారిస్ వేదికగా జరిగిన ఒలింపిక్స్‌లో మహిళల షూటింగ్ విభాగంలో రెండు పతకాలు సాధించి చరిత్ర సృష్టించిన యువ సంచలనం మను బాకర్‌తో సహా మొత్తం నలుగురికి ఖేల్రత్న అవార్డులను అందజేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన డి. గుకేశ్, హాకీ స్టార్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్‌లు 2024 సంవత్సరానికి గాను ఖేల్రత్న అవార్డులను అందుకున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన జివాంజీ దీప్తి (పారా అథ్లెటిక్స్), జ్యోతి యర్రాజీ (అథ్లెటిక్స్)లకు అర్జున వివరాలు 2లో

# కృష్ణాజలాలపై కెసిఆర్ పోరు ఫలించింది: కవిత

**హైదరాబాద్,జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీడుబడ్డ తెలంగాణ భూములకు కృష్ణా జలాలను మళ్లించాలని ఉద్యమ నేత కెసిఆర్ చేసిన కృషి ఫలించిందని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో వాటాపై ట్రిబ్యునల్ ఉత్తర్వులపై ఎంఎల్‌సి కవిత ఎక్స్ వేదికగా స్పందించారు. కృష్ణా నీళ్లలో మా వాటా మాకే అని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేసిన పోరాట ఫలాలు అందుకోవడం ఎంతో దూరంలో లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రాల వారీగా నీటి



కేటాయింపులపై విచారణ జరపాలని గత పదేళ్లుగా కెసిఆర్ చేసిన వాదనకే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మొగ్గు చూపడం సంతోషకరమని అన్నారు. ఇది బిఆర్ఎస్ పార్టీ విజయం? తెలంగాణ ప్రజల విజయం అంటూ ట్వీట్ చేశారు.

# దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించడానికి పలు ప్రాంతాల్లో ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటుచేశామన్నారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం దేశంలో ఆటో పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ దశాబ్దం చివరికి ఎలక్ట్రిక్ వాహనాల(ఇ÷ఎ)అమ్మకాలు ఎనిమిది రెట్లు పెరుగుతాయని అన్నారు. 5 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఫ్రేమ్-2 పథకం కింద రూ.8000 కోట్లకు పైగా సబ్సిడీగా ఇచ్చామని ప్రధాని పేర్కొన్నారు. దీంతో 16 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటుచేశామన్నారు. ఢిల్లీలోనే 1200 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు భారతదేశంలో నాణ్యమైన రోడ్లు లేకపోవడంతో ప్రజలు కార్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపకపోయేవారని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారుతుండటంతో కార్లకు డిమాండ్ పెరుగుతోందన్నారు. ఏడాదికి దాదాపు 2.5 కోట్ల కార్లు విక్రయమవుతున్నాయని తెలిపారు. దేశ రాజధానిలోని భారత మండపంలో నేడు ప్రారంభమైన 'భారత్ మొబిలిటీ ఎక్స్ పో.. 22వ తేదీ వరకు జరగనుంది. యశోభూమి, గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో సెంటర్/మార్ట్ వేదికల్లో ఎక్స్‌పో కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 3053 దరఖాస్తులు

**హైదరాబాద్,జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 3053 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 111, విద్యుత్ శాఖ కు సంబంధించి 100, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 2691 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 96 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# నేరేడ్‌మెట్ పరిధిలో డ్రగ్స్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

నిందితులు రాజస్థాన్‌కు చెందిన మహేష్, మహిపాల్‌గా గుర్తించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో అధిక ధరలకు నిందితులు హెరాయిన్ విక్రయిస్తున్నారని అన్నారు. నిందితులు రాజస్థాన్‌కు చెందిన వారైనా నేరేడ్‌మెట్ పరిధిలో స్థిరపడ్డారని అన్నారు. వినియోగదారులకు డ్రగ్స్ చేరవేయడంలో వివిధ పద్ధతులు వాడుతున్నారన్నారు. నిందితులు గ్యాస్ సిలిండర్ రిపేర్లు చేసే వారిగా పనిచేస్తున్నారని తెలిపారు. గ్యాస్ రిపేర్‌కు సంబంధించిన పరికరాల్లో ప్యాక్ చేసి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని అన్నారు. గ్యాస్ సిలిండర్ వాల్వ్‌లలో ప్యాక్ చేసి విక్రయిస్తున్నారని తెలిపారు. అనుమానం రాకుండా ఇలాంటి టెక్నిక్స్ వాడుతున్నారని చెప్పారు. ఓలా, ఊబర్, రాపిడో సహా ఇతర మార్గాల ద్వారా వీటిని కస్టమర్లకు చేరవేస్తున్నారన్నారు. 200 గ్రాముల హెరాయిన్ లక్ష రూపాయలకు కొనుగోలు చేసి... దానిని దాదాపు రూ. 23 నుంచి 25 లక్షల వరకు విక్రయిస్తున్నారన్నారు. రాజస్థాన్‌కు చెందిన శంషుద్దీన్ అనే డ్రగ్ పెడ్లర్ నుంచి నిందితులు డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. 2024 నుంచి ఇప్పటి వరకు రాచకొండ పరిదిలో దాదాపు రూ. 88 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేశామని తెలిపారు. కమిషనరేట్‌లో డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని చెప్పారు. పిల్లలు, యువత ఇలాంటి మత్తు పదార్థాలకు బలికావద్దంటే... ప్రజల సహకారం కూడా కావాల ని చెప్పారు. డ్రగ్స్ సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని అన్నారు. వీటిపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. కళాశాలల్లోకి వెళ్లి యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. నిన్న జరిగిన కాల్పుల ఘటనకు సంబంధించి తమ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు కూడా వారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టారని సీపీ తెలిపారు.

# మను బాకర్, గుకేశ్‌లకు ఖేల్ రత్న పురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)

అవార్డులు లభించాయి. వీరితో పాటు మరో 32 మంది అర్జున అవార్డులను అందుకున్నారు. అంతేగాక ఐదుగురు ద్రోణాచార్య పురస్కారాలను స్వీకరించారు. లైఫ్ టైం కేటగిరీలో మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండ్ కొలాకో (ఫుట్‌బాల్) ద్రోణాచార్య పురస్కారాలను అందుకున్నారు. అన్ను రాణి (అథ్లెటిక్స్), నీతూ (బాక్సింగ్), స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్‌జోత్ (షూటింగ్) తదితరులకు అర్జున అవార్డులను ప్రదానం చేశారు. సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ)లకు ద్రోణాచార్య అవార్డులు లభించాయి. **తెలుగు తేజం దీప్తికి అర్జున...** తెలంగాణ (వరంగల్)కు చెందిన స్టార్ పారా అథ్లెట్ జివాంజీ దీప్తి ప్రతిష్ఠాత్మకమైన అర్జున అవార్డును అందుకుంది. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా దీప్తి ఈ పురస్కారాన్ని స్వీకరించింది. పారా అథ్లెటిక్స్‌లో దీప్తి అసాధారణ ఆటతో అలరిస్తున్న విషయం తెలిసిందే. పారిస్ పారాలింపిక్స్‌తో సహా ప్రపంచ ఛాంపియన్‌షిప్, ఆసియా అథ్లెటిక్స్ పోటీల్లో దీప్తి పతకాలు సాధించింది. ఆమె ప్రతిభకు గుర్తింపుగా అర్జున అవార్డును ప్రకటించారు. మరోవైపు విశాఖపట్నంకు చెందిన జ్యోతి యర్రాజీ కూడా అర్జున అవార్డును అందుకుంది.

# మా మేనిఫెస్టోను కాపీ కొట్టారు

(మొదటి పేజీ తరువాయి)

ఉచితాలు మంచివి కావని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇంతవరకూ చెబుతూ వచ్చారు. ఇప్పుడు ఉచిత హామీలు గుప్పించడం ద్వారా గతంలో తాము చెప్పినది తప్పని, కేజ్రీవాల్ చేసింది సరైనదేనని ఒప్పుకున్నట్టు అయింది. ఉచితాలు హానికరం కాదని, దేశానికి భగవంతుని ప్రసాదమని మోదీ చెప్పాలి' అని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. కేజ్రీవాల్ పథకాలన్నింటినీ కొనసాగిస్తామని నడ్డా ఇప్పుడు చెబుతున్నారని, ఆ విషయాన్ని సంకల్ప్ పాత్రలోనూ చేర్చారని అన్నారు. ఢిల్లీలోని మొహల్లా క్లినిక్‌లను మూసేస్తామని నడ్డా చెబుతుండటంపై తాను ఈరోజు ఢిల్లీ ప్రజల వద్దకు వెళ్లి, మొహల్లా క్లినిక్‌కు కావాలా, వద్దా అని అడిగానని చెప్పారు. మొహల్లా క్లినిక్‌లకు అనుకూలంగా ఉన్న వారు ఆప్‌కు ఓటు వేయాలని, వద్దనుకునే వారు బీజేపీకి ఓటు వేయాలని అన్నారు.నా పని మరింత మెరుగ్గా ఎలా చేయాలో నాకు బాగా తెలుసు. కేజ్రీవాల్ చేసే పనే మీరు చేస్తే మిమ్మల్ని ఎందుకు ఎన్నుకోవాలని ప్రజలు బీజేపీని అడుగుతున్నారు' అని ఆయన చెప్పారు. బీజేపీ మేనిఫెస్టో క్లుప్తంగా చెప్పాలంటే, కేజ్రీవాల్ చేసిన పనిని బీజేపీ అభినందించిందని చెప్పారు. బీజేపీకి ఒక ఎ÷-లానింగ్ అంటూ ఏదీ లేదని, ఆప్ మేనిఫెస్టోపై, ఆప్ హామీలపై పోటీ చేయాలనుకుంటోందని విమర్శించారు. ఇంతకంటే దరుదృష్టం మరొకటి ఉండదన్నారు. ఎలాంటి విజన్ కానీ, ఆలోచనలు కానీ ఎ÷-లానింగ్ కానీ లేని పార్టీని తన జీవితంలో ఎన్నడూ చూడలేదని బీజేపీపై కేజ్రీవాల్ విమర్శించారు.

# స్కిల్ వర్సిటీకి టెక్నికల్ సహకారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ ఇక్కడ అందుబాటులో ఉంటుంది. ఐటీఈకి ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు ఐటీఈలో నేరుగా శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తన శిక్షకులకు ఐటీఈతో ట్రెయినింగ్ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా ఒప్పందరం కుదుర్చుకుంది. తాజా ఎంఓయు వల్ల సింగపూర్ ఐటీఈ పాఠ్యాంశాలను మనం ఉపయోగించుకునే వీలు కలుగుతుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రి తొలిరోజు పర్యటనలోనే ఈ కీలక ఒప్పందం జరిగింది. ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటనలో తొలిరోజు విశేష స్పందన లభించింది. పర్యటనలో భాగంగా సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించారు. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవెలప్మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. దీనిపై ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది. కాగా.. ఉదయం సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ, మూసీ పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య, ఐటీ, నైపుణ్య నిర్మాణంపై వారు చర్చించారు. సీఎంతో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్ భేటీలో పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలని.. అర గ్యారెంటీ అమలు

- సర్పంచ్ ఎన్నికల్లో ఎక్కడికక్కడ నిలదీయండి
- బాకీలు అడిగినట్లుగా కాంగ్రెస్ నేతలను అడగండి
- తులం బంగారం సహా హామీలపై ప్రశ్నించండి
- చేవెళ్లలో ఉప ఎన్నిక రావడం ఖాయం
- హామీలను అమలు చేసేదాకా నిలదీస్తూనే ఉంటా
- షాబాద్ బిఆర్ఎస్ రైతు ధర్నా సభలో కెటిఆర్



**రంగారెడ్డి,జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలని చెప్పి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణంతో సరిపెట్టారని ఆరోపించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన ప్రసంగించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న 1.67 కోట్ల మంది ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,500 చొప్పున రూ.30వేలు సీఎం రేవంత్‌రెడ్డి బాకీ ఉన్నారు. ఒక్కో రైతుకు ఎకరానికి రూ.17,500 బాకీ పడ్డారు. రైతులందరికీ రుణమాఫీ చేశామని నిరూపిస్తే రాజీనామా చేస్తా. గతంలో రైతుబంధుకు అడ్డుగా పిటిషన్ వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ మహిళలు, రైతులు నిలదీయాలని ఈ సందర్భంగా కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రుణమాఫీ వంద శాతం పూర్తయిందని నిరూపిస్తే.. నేను, మా ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తాం' అంటూ సవాల్ విసిరారు. ఆరు గ్యారెంటీలు ఇచ్చి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. కేవలం ఫ్రీ బస్సుతో సరిపెట్టారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి.. మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు రేవంత్ రూ.30 వేలు బాకీ పడ్డారని.. రూ.30 వేలు ఇస్తేనే ఓటేస్తామని మహిళలు నిలదీయాలని మాజీ మంత్రి అన్నారు. ఎన్నికలప్పుడు రూ.7600 కోట్లు రైతుబంధు వేసేందుకు తాము సిద్ధమైతే ఈసీకి లేఖ రాసి రైతు బంధును వేయనీయకుండా అడ్డుకున్నారన్నారు. యాసంగి పంట సమయంలో రైతుల కోసం రూ.7600 కోట్లు పెడితే.. రేవంత్ ప్రభుత్వం వచ్చాక నాట్లు వేసే సమయంలో కాకుండా.. పార్లమెంటు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రైతుల ఖాతాలో వేశారని విమర్శించారు. ఒక్కసారి మాత్రమే కేసీఆర్ ఇచ్చిన డబ్బులను రైతు భరోసా కింద వేశారని.. ఆ తరువాత రైతు భరోసా ముచ్చటే లేదన్నారు. రేవంత్ రెడ్డికి తులం బంగారం దొరకతలేదా ..? బంగారం షాపుడో నిన్ను నమ్మడం లేదా..? పెళ్ళైన ఆడబిడ్డలకు 80 వేల చొప్పున బాకీ ఉన్నాడు. సిలిండర్ ఫ్రీగా వస్తలేదు. కరెంట్ 200 యూనిట్ల ఫ్రీగా ఇవ్వడం లేదు. పచ్చి మోసగాడు.. పచ్చి అబద్దాల కోరు సీఎం రేవంత్.. 420 కేసు పెట్టాలంటే రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలి. మనం కేసులు పెట్టినా.. పోలీసులు దరఖాస్తు తీసుకోవడం లేదు. రేవంత్ రెడ్డి భయం పట్టుకుంది వాళ్లకు. అందుకే ఓట్లప్పుడే రేవంత్ రెడ్డికి చురుకు పెట్టాలని కేటీఆర్ చెప్పారు. చేవెళ్ల నియోజకవర్గంలో త్వరలోనే ఉప ఎన్నిక రాబోతుందని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను రైతులు, ఆడబిడ్డలు ఎండగట్టాలని కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌కు ఓటేయడంతో ఇక్కడున్న ఎమ్మెల్యే గెలిచిండు. ఇప్పుడు రేవంత్ రెడ్డి సంకలో జొచ్చిండు. అభివృద్ధి కోసం పోయాను అని అంటుండు. ఈ ఏడాదిలో ఏం అభివృద్ధి జరిగింది..? రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా అమలైందా..? ఆడబిడ్డలకు తులం బంగారం, స్కూటీ ఇచ్చావా..? ఏం అభివృద్ధి అయింది.. ఉన్నది పీకింది. ఎన్నికలు వచ్చినప్పుడు చేవేళ్లలోనే కాదు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల 10 నియోజకవర్గాల్లో బుద్ధి చెబుదాం. రైతు భరోసా వేయనందుకు, వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టినందుకు, రుణమాఫీ మోసం చేసిందుకు, ఆడబిడ్డలకు రూ. 2500 ఇవ్వనందుకు, మా భూమి మాకే ఉండాలన్న పాపానికి 40 మంది రైతులను జైల్లో పెట్టి హంసించినందుకు.. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం. చివరకు వృద్ధులను కూడా మోసం చేసిండు. ఆసరా పెన్షన్లు 4 వేలు ఇవ్వడం లేదు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.రేవంత్ రెడ్డి నోటికి హద్దు లేదు. మందికి పుట్టిన బిడ్డలను మా బిడ్డలు అని చెప్పుకుంటుండు. కేసీఆర్ ఇచ్చిన 44 వేల ఉద్యోగాలను నేను ఇచ్చిన అని చెప్పుకుంటూ మోసం చేస్తున్నాడు. ఇవాళ షాబాద్‌లో జరిగిన ధర్నా మొట్టమొదటి.. మిగతా చోట్ల కూడా ధర్నా చేస్తాం. 70 లక్షల మంది రైతుల పక్షాన, 22 లక్షల మంది కౌలు రైతుల పక్షాన, భూమి లేని నిరుపేదల పక్షాన అడుగుతున్నాం.. ఇచ్చిన మాట నిలబెట్టుకో.. అందరికీ రైతుభరోసా జమ చేయ్.. లేదంటే రేపు పంచాయతీ ఎన్నికల్లో నీ వీపు చింతపండు చేస్తారు మా ఆడబిడ్డలు, రైతులు. ఇది ఆరంభం మాత్రమే.. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడతూనే ఉంటాం.. ఎన్ని కేసులు పెట్టినా.. జైళ్లకు పంపించినా రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు.ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, భారాస నేతలు శ్రీనివాస్‌గౌడ్, పట్నం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)



సచివాలయంలోని తన కార్యాలయంలో శుక్రవారంనాడు చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ , హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ వి.పి. గౌతమ్,జిహెచ్ ఎం సీ కమిషనర్ ఇలంబర్తి, సిఎంఆర్‌వో డైరెక్టర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్ విభాగాన్ని సమకూర్చుకోవడం, ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారి నియామకం, సర్వేయర్ల నియామకంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్దిదారులకు సంబంధించిన నివాస స్థలం ఉన్నవారి జాబితా, నివాస స్థలం లేని వారి జాబితా రెండు జాబితాలను గ్రామసభల్లో పెట్టాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం హౌసింగ్ కార్పొరేషన్‌లో 274 మంది ఇంజనీర్లు మాత్రమే ఉన్నారని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం , పర్యవేక్షణకు మరో 400 మంది ఇంజనీర్లు అవసరమని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. ఇతర ప్రభుత్వ విభాగాలలో ఇంజనీరింగ్ సిబ్బంది సేవలను ఏ విధంగా ఉపయోగించు కోవచ్చు వంటి అంశాలను పరిశీలించాలని ఈ సందర్భంగా మంత్రి సిఎస్ కి సూచించారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. విలేజీ రెవెన్యూ వ్యవస్థకు సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని ఇందుకోసం విఆర్వో, విఆర్ఎ నుంచి అర్హులైన వారిని ఎంపిక చేసి ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించాలని, ఈ పరీక్షకు సంబంధించిన విధివిధానాలను తక్షణమే రూపొందించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని అదనంగా మరో వెయ్యి మంది సర్వేయర్లు అవసరమున్న నేపథ్యంలో సర్వేయర్ల ఎంపికకు కావలసిన ప్రణాళిక తయారు చేయాలని ఎంపిక విధానం పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.

# పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు

- కొత్త కార్డులను 26 నుంచి ఇవ్వబోతున్నాం
- విపక్షాల దుష్ప్రచారం నమ్మకండి
- మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ



**కరీంనగర్,జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాత రేషన్ కార్డులు తొలగిస్తారనే ప్రచారం అబద్దమని, అలాంటివి నమ్మవద్దని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ నెల26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టం చేశారు. అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి జనవరి 26 నుండి కొత్త కార్డులు ప్రభుత్వం ఇస్తుందని, ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్దాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే.. సంబంధిత అధికారికి, ప్రజాప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వచ్చని మంత్రి పొన్నం చెప్పారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఇందుర్తి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ? 'జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుంది. తెలంగాణ ప్రజలకు కొన్ని అంశాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నా. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు పాత 90 లక్షల రేషన్ కార్డులు చర్చ కాదు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారికి, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి శుభవార్త చెబుతున్నా. అర్హత ఉన్న వారికి జనవరి 26 నుండి రేషన్ కార్డులు ఈ ప్రభుత్వం ఇస్తుంది. ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్దాంతం చేస్తున్నాయి. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వవచ్చని తెలిపారు. 'పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే నమ్మవద్దు. కుల సర్వే ఆధారంగా అప్లికేషన్ల సమాచారంతో కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయి. ఇందుర్తిలో 71 కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు వస్తున్నాయి. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాం. రైతు భరోసా 12 వేలు ఇస్తున్నాం. మండల స్థాయిలో ఎంపీడీఓతోపాటు యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లేదా జీసీఎస్ఓ పర్యవేక్షకులుగా ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# భారతదేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది..!

**● బీఆర్ఎస్ నిరంకుశ పాలన నుండి కాంగ్రెస్ ప్రజాస్వామ్య పాలన ● అన్ని వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ● ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాలనలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి**




**హనుమకొండ,జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర బీజేపీ పాలనలో భారతదేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆరోపించారు. శుక్రవారం రఘునాథపల్లి మండలం నిడిగొండ సత్య సాయి గార్డెన్స్ లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. బిజెపి మతతత్వ పార్టీ అని కులాలు మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతోందని విమర్శించారు. నరేంద్ర మోడీ అమిత్ షాలు రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలు చేస్తున్నారని, అంబేద్కర్ ను అధ:పాతాళానికి తొక్కే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. పార్లమెంట్ వేదికగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌ను అవమానించారని అన్నారు. అంబేద్కర్ ని తలుచుకోవడం అంటే తమకు స్వర్గంతో సమానమని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఈరోజు దేశంలో బలహీన వర్గాలకు న్యాయం, మహిళలకు అవకాశాలు పెరిగాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలన నుండి కాంగ్రెస్ ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో పేద బడుగు బలహీన వర్గాలన్నింటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలకు కట్టుబడి ఉందని, దశల వారీగా వాటి అమలు ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500కు వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఓవైపు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు కడుతూనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. బిజెపి - బీఆర్ఎస్ ల మధ్య జైలు, బెయిలు బంధం కొనసాగుతుందని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దెబ్బతీయడానికి బీఆర్ఎస్-బీజేపీ కూటమి ప్రయత్నిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వివిధ శాఖల మంత్రులను కలిసి ఒక్క ఏడాదిలొనే నియోజకవర్గ అభివృద్ధికి 750 కోట్లు మంజూరు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరికి దక్కుతుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీగా చేసుకోవడంతోపాటు, యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ ఆఫీసుల కాంప్లెక్స్, 100 పడకల ఆసుపత్రితో పాటు, ప్రతి ఎకరానికి సాగునీరు అందించే దిశగా అభివృద్ధి చేస్తున్నారని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో తన వంతు సహకారంలో అందించడంలో ముందుంటానని ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా అభివృద్ధికి 6 వేల కోట్లు కేటాయించారని అన్నారు. వరంగల్ సిటీ మాస్టర్ ప్లాన్, భూగర్భ డ్రైనేజీ, మామునూరు ఎయిర్ పోర్టు, కాజీపేట జంక్షన్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పనులు వెగంగా జరుగుతున్నాయని తెలిపారు. పదేళ్ల తరువాత మళ్ళీ కాంగ్రెస్ పాలనలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాబోతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో వరంగల్ మరింత అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. సభ అధ్యక్షులు కోళ్ల రవి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, మరియు మండల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా మరియు మండల యువజన నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు మహిళా కాంగ్రెస్ సభ్యులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ సమీక్షలో ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు, బయ్యారం,జనవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నీటిపారుదల శాఖ స్టేట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు కి బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మూల మధుకర్ రెడ్డి వినతి పత్రం అందించారు. బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం. ఈ ప్రాంతంలో నివసించే ప్రజలంతా వ్యవసాయం మీది ఆధార పడి జీవనం కొనసాగిస్తుంటారు. బయ్యారం ప్రాంతానికి ప్రధాన నీటి వనరులైన బయ్యారం పెద్ద చెరువు ద్వారా మండలంలో 15 వేల ఎకరాలు సాగు అవుతుందని(రెవెన్యూ రికార్డ్ ప్రకారం 7200 ఎకరాలు) బయ్యారం చెరువు అలుగు ద్వారా గార్ల మండలం సాగు అవుతున్నదని, బయ్యారం చెరువు మొత్తం కూడా వర్షం నీటితో నిండుతున్నదని, ఒక్క పంట కూడా పండే పరిస్థితి లేదని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పాకాల చెరువు నుండి లిఫ్ట్ ద్వారా పుట్టల భూపతి వద్ద పెద్ద వాగుకి 15 కి.మీ లిఫ్ట్ చేస్తే నేరుగా పంది పంపుల వాగు ద్వారా బయ్యారం పెద్ద చెరువు లోకి నీరు చేరుతుందని దీన్ని అతి తక్కువ ఖర్చుతో పూర్తి చేయవచ్చని తెలిపారు. బయ్యారం చెరువు అలుగుని మూడు ఫీట్లు ఎత్తు పెంచి లోపల ఉన్న పూడిక సుమారు రెండు మీటర్లు తీసి లింగగిరి వద్ద లిఫ్ట్ నిర్మాణం చేసి తులారం ప్రాజెక్ట్ కు నీటిని తరలించ వచ్చని అంతే కాకుండా పందిపంపుల వాగు పైన చెక్ డ్యామ్ నిర్మాణాలు చేసి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న అన్నీ చెరువులు, కుంటలను నింపినట్లయితే మండలం లోని 100 గ్రామాల రైతులకు సంబందించిన భూములు రెండు పంటలు పండించ వచ్చని అన్నారు. అలాగే మహబూబాబాద్ మండలం లో కంబాలపల్లి చెరువు ద్వార బయ్యారం మండలంలో గౌరారం గ్రామంలో 1964 ఆనకట్టను నిర్మించారని, ఆ ఆయకట్టులో కంబాలపల్లి చెరువు అలుగు నీరు మరియు తులారం ప్రాజెక్ట్ అలుగు నీటితో నిండి దీని ద్వారా ఉప్పలపాడు గ్రామ పంచాయతి లోని సుమారు వెయ్యి ఎకరాలు సాగు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా గతంలో నెలంచ వాగు పైన చెక్ డ్యామ్ ను నిర్మించి ఆ నీటిని కాలువ ద్వారా కంబాలపల్లి చెరువుకు మళ్లించారని ఆ నీరు కేవలం 10 శాతం మాత్రమే కంబాలపల్లి చేరువులోకి వస్తున్నదని మిగిలిన 90 శాతం నీరు గోవిందాపురం చెరువు నిండి పాఖాల వాగులో వృదాగా పోతుందని కాబట్టి నెలంచ వాగు నీటిని పూర్తి స్థాయిలో కంబాలపల్లి చేరువుకి మళ్లీస్తే కంబాలపల్లి చెరువు మరియు తులారం ప్రాజెక్ట్ అనుసందానం చేసినట్లయితే గౌరారం, బాలాజీ పేట,ఉప్పలపాడు, వెంకట్రాంపురం గ్రామ పంచాయితిల రైతులకు రెండు పంటలు పండే అవకాశం ఉన్నదని తెలియజేశారు. దాంతో పాటు తులారం ప్రాజెక్ట్ ఎత్తు కూడా సుమారు 3 మీటర్లు పెంచి తూములు నిర్మించాలని, గతంలో మహబూబాబాద్ మండలం లోని పాత రెడ్యాల వద్ద పాకాల వాగు పైన గతంలో చెక్ డ్యామ్ నిర్మించి కాలువ ద్వారా గడ్డిగూడెం, జమాండ్లపల్లి భూములకు నీరిస్తూ బయ్యారం మండలంలోని రామలింగప్పా, కుమ్మరికుంట చెరువుకు నీరు వచ్చే విధంగా కాలువ నిర్మాణం జరిగింది కాని కాలువలు సరిగ్గా లేక రామలింగప్పా చెరువుకు నీరు అందక గొల్లగూడెం, నాగారం తండా, నర్సతండా, మాన్యతండా రైతులు ప్రతి సంవత్సరం నష్ట పోతున్నారని ఈ కాలువకు రెండు వైపులా గైడ్ వాల్ మరియు కల్వర్ట్ నిర్మించాలని కోరారు. పై విషయాలపై నీటిపారుదల శాఖ స్టేట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,ఎమ్మెల్యే కోరం కనకయ్య సానుకూలంగా స్పందించారు. అతి త్వరలో ఉన్నతధికారులతో పరిశీలిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ అధికారులు బయ్యారం సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, తమ్మిశెట్టి వెంకటపతి, రాసమల్ల నాగేశ్వరరావు,మందాటి శ్రీను,కేస నీరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# 20న జరిగే లక్ష డప్పులు వేల గొంతుల సన్నాహక మహా ప్రదర్శనను విజయవంతం చేయండి

**● ప్రముఖ కవి రచయిత మిట్టపల్లి సురేందర్**

**● బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



**హనుమకొండ, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** 20న జరిగే లక్ష డప్పులు వేల గొంతుల సన్నాహక మహా ప్రదర్శనను కుల సంఘాల నాయకులు, సంఘాల నాయకులు అధిక సంఖ్యలో వచ్చి మహా ర్యాలీని విజయవంతం చేయాలని అన్ని ప్రజా కులా సంఘాలు, నేతలు పిలుపునిచ్చాయి. శుక్రవారం హరిత కాకతీయలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ నేతృత్వంలో అన్ని కుల సంఘాలు ప్రజాల సంఘాల నాయకులతో సమావేశం జరిగింది. తెలంగాణలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వేయి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ విగ్రహాల వరకు మహా ర్యాలీ ప్రదర్శన ఉంది ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ విచ్చే స్తున్నారని, కావున కుల సంఘాల నాయకులు సంఘాల నాయకులు అధిక సంఖ్యలో వచ్చి మహా ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మండే మాదిగల గుండె చప్పుడు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతంకై హైదరాబాదులో జరిగే ప్రదర్శన విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ సమావేశానికి అతిథులుగా మిట్టపల్లి సురేందర్ కవి రచయిత, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గార్లు హాజరై మాట్లాడుతూ.. అదే విధంగా ప్రజాసంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ..గౌరవ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని,వర్గీకరణ చేస్తే విజయోత్సవం లేకుంటే సర్కారుకు చావు డప్పే అని, దండోరా దండయాత్ర చూపిస్తామన్నారు. ఎస్సీలలో ఉన్నటువంటి అన్ని కులాల ప్రజలకు విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు అన్ని రంగాలలో జనాభా ప్రాతిపదికన సమాన వాటా దక్కాలనే ప్రధాన ధ్యేయంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్నామని గౌరవ సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని అదేవిధంగా మాలల కుట్రలు తిప్పి కొట్టేందుకు ప్రతి మాదిగ బిడ్డ డప్పు సంకనేసుకుని ఫిబ్రవరి 7న జరిగే “వెయ్యి గొంతులు- లక్ష డప్పులు” మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శనకు తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. వర్గీకరణ మీద దేశవ్యాప్తంగా వేసిన కమీషన్లు, కమిటీలు వర్గీకరణకు సానుకూలంగా ప్రభుత్వాలకు నివేదికల సమర్పించాయని ఆయా పార్టీలు మేనిఫెస్టోలో కూడా వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయని అయినా కూడా కొంతమంది స్వార్థ మాల రాజకీయ నాయకులు వర్గీకరణ జరగకుండా అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు సమాజంలో ఉన్న అన్ని వర్గాలు వర్గీకరణ ఉద్యమానికి బాసటగా నిలిచాయన్నారు. లక్షల కోట్లు సంపాదించిన గడ్డం వివేక్ కుటుంబం రాజకీయ రూపంలో ఆగస్టు 1 తేదిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు కాకుండా వర్గీకరణ జరగకుండా సామాజిక న్యాయానికి అడ్డుపడుతున్నారన్నారు. ఇన్ని ఏళ్ళుగా రిజర్వేషన్ల ఫలాలను మాల సామాజిక వర్గం వారే వారి జనాభాకు మించి లబ్ధి పొందుతున్నారన్నారు, వర్గీకరణ ఉద్యమం ఎవరికి వ్యతిరేకం కాదన్నారు. ఎమ్మార్పీఎస్ సమాజంలో ఉన్న అన్ని వర్గాల కోసం పొరటం చేస్తుందన్నారు, మాదిగ, ఉపకులాల విద్యార్థులకు విద్య ఉద్యోగ అవకాశాలు రావాలంటే జీవితాలు బాగుపడాలంటే వర్గీకర ణ జరగాలని తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తాను చేయకుండా మాట తప్పి ముందుకెళ్తుందని తక్షణమే వర్గీకరణ చేయాలని అదేవిధంగా వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలు అడ్డుకునేందుకు భూమి ఆకాశం దద్దరిల్లేలా మాదిగల మండే గుండె చప్పుడును ప్రపంచానికి తెలియజేసేందుకు ఫిబ్రవరి 7 న హైదరాబాదులో తలపెట్టిన “వెయ్యి గొంతులు -లక్ష డప్పుల” మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరడం జరిగింది.మంద కుమార్ మాదిగ, బొడ్డు దయాకర్ మాదిగ బొచ్చు తిరుపతి మాదిగ గోపు జయపాల్ రెడ్డి రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మేకల కేదార్ యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు బైరపాక జయకర్ బార్ కౌన్సిలింగ్ సభ్యులు, వీరదాసు వెంకటరత్నం మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, నీలా శ్రీధర్ రావు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, తండూరి మోహన్, వేల్పుల సూరన్న కాపు, బుట్టి శ్యామ్ జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు, రామచంద్రయ్య యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి లాప్టప్ బహుకరణ

**● దొంతి అవియుక్త్ రెడ్డి**



**నర్సంపేట, జనవరి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** చెన్నారావుపేట మండలం బాపునగర్ గ్రామానికి చెందిన మంతెన ప్రభుదాస్ కుమారుడు మంతెన సన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లి గూడెం నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో సివిల్ ఇంజనిరింగ్ రెండవ సంవత్సరం చదువుతుండగా సన్నీ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్నీ స్థానిక నర్సంపేట శాసనసభ్యులు పేద ప్రజల పెన్నిధి దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఏమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తన కుమారుడు యువ నాయకుడు దొంతి అవియుక్త్ రెడ్డి సహకారంతో ఏసర్ కంపెనీకి చెందిన 55990 రూపాయల విలువ గల లాప్ టాప్ ను పేద విద్యార్థి మంతెన సన్నీకి బహుకరించగా మంతెన సన్నీ దొంతి అవియుక్త్ రెడ్డికి రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు.

## వన దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని, కుటుంబ సభ్యులు



**హనుమకొండ, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆసియ ఖండంలోనే అతిపెద్ద జన, వన జాతరైన మేడారం శ్రీ సమ్మక్క సారాలమ్మ సన్నిధిలో శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి-నీలిమ రెడ్డి, అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి, కుటుంబ సభ్యులు తల్లులకు మొక్కులు చెల్లించారు. అంతకు ముందు ఆలయ సాంప్రదాయ పద్ధతుల్లో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకి పండితులు స్వాగతం పలికారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి మొక్కులు సమర్పించుకున్నారు. ఎమ్మెల్యే వెంట కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## అథ్లెట్ దీప్తి జీవంజికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ‘అర్జున అవార్డును” అందుకున్న దీప్తి జీవంజి**



**హనుమకొండ, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రపతి భవన్‌లో జరిగిన జాతీయ క్రీడా అవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా శుక్రవారం ‘అర్జున అవార్డును” అందుకున్న మన తెలంగాణ క్రీడారత్నం, వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామ ముద్దుబిడ్డ, పారా ఒలింపియన్ అథ్లెట్ దీప్తి జీవంజి కి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ నాటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలను ప్రోత్సహిస్తూ వారిని గౌరవిస్తూ అలాగే మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించేలా మెరుగైన స్పోర్ట్స్ పాలసీతో ప్రజా ప్రభుత్వం ముందుకుపోతున్న విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గుర్తుచేశారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...



**బెజ్జంకి, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం బెజ్జంకి మండల కేంద్రంలో అంబేద్కర్ మహిళా సంఘం కల్లెపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే...



**బెజ్జంకి, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం బెజ్జంకి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారిని దర్శించుకొని కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ.

## తెలంగాణ ప్రసూతి ప్రగతి, వైద్యులు అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం...



**కరీంనగర్, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం జనవరి 17 తేదీన కరీంనగర్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు "తెలంగాణా ప్రసూతి ప్రగతి" మీద జిల్లా వైద్య అధికారులతో మరియు జిల్లా ఆసుపత్రి వైద్యులు తో ఆరోగ్యశ్రీ, ఆరోగ్య మహిళ, ప్రసూతి వైద్యం ప్రగతి పై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిగారు సమీక్ష సమావేశం నిర్వహించారు శంకరపట్నం పిహెచ్ చాలా మంచిగా మెయింటైన్ చేస్తున్నారని కలెక్టర్ అభినందించారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రాఫుల్ దేశాయ్, స్పెషల్ కలెక్టర్ అజయ్ , జిల్లా మెడికల్ అధికారి వెంకట రమణ పాల్గొన్నారు.

## గద్దర్ విగ్రహ భూమిపూజకు ప్రజలు తరలి రావాలి: స్వామి



**కరీంనగర్ టౌన్, జనవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహ భూమిపూజకు కరీంనగర్ నియోజకవర్గం నుంచి భారీగా తరలిరావాలని గద్దర్ గళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గద్దర్ విగ్రహ ప్రతిష్ఠ కమిటీ చైర్మన్ గజ్జల స్వామి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో గద్దర్ పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా అంటూ.. తన ఆటపాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసి పడేలా చేసి స్వరాష్ట్ర సాధనలో తను ముఖ్యభూమిక పోషించారని గుర్తుచేశారు.

# ప్రజల మౌలిక సమస్యలపై ఉద్యమించండి

- ప్రజా సంఘాల జనరల్ బాడి సమావేశంలో ఐఎఫ్‌టియు(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి పిలుపు
- బీఆర్‌సిఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా సిహెచ్ హరిబాబు, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడిగా జె.రమేష్, ఐపివైఎల్ రాష్ట్ర కన్వీనగా పి.సురేష్ ఎన్నిక




**రాజమండ్రి, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత దళారీ మనువాద కేంద్ర, రాష్ట్ర పాలకవర్గాలు అనుసరిస్తున్న అన్నిరకాల మూడ అంధ విశ్వాసాలకు, అప్రజాస్వామిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజల మౌళిక సమస్యల పరిష్కారం కొరకు సంఘటితంగా ఉద్యమించాలని ఐ.ఎఫ్.టి.యు.(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి ప్రజా సంఘాల నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. జనవరి-17, 2025, శుక్రవారం రోజున రాజమండ్రి, గోకవరంలో సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ అనుబంధ ప్రజా సంఘాలకు చెందిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడి సమావేశం జయప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా షేక్ షావలి ప్రసంగిస్తూ ప్రజల సమస్యలను పక్కదారి పట్టించే కుట్రలో బాగంగా కేంద్ర, రాష్ట్ర పాలకులు కుల, మత, ప్రాంతీయతత్వం లాంటి వేర్పాటువాద ఉద్యమాలను ముందుకు తెస్తున్నారని ఎండగట్టారు. ఎన్నికల సందర్భంగా సాధ్యం కాని హామీలతో ప్రజలను భ్రమలకు గురిచేసి, ప్రజల ఓటు బాంకును కొల్లగొట్టిన పాలక ప్రభుత్వాలు ప్రజల మధ్య విద్వేష పూరిత రెచ్చగొట్టే విధానాలను అనుసరిస్తున్నా రని అన్నారు. పౌర ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు, ఇచ్చిన హామీలు అమలుకు, దేశవ్యాప్తంగా వివిధ సెక్షన్ల ప్రజానీకం తమ మనుగడ కొరకు, స్వేచ్ఛ, ,, స్వతంత్రాల కొరకు ఉద్యమిస్తున్న వారందరికీ సంఘీభావం తెలుపుతూ, కలిసి వచ్చే వారితో కలిసి సంఘటితంగా ఉద్యమి ంచాలని కోరారు. అందుకొరకు దళితులు, ఆదివాసులు, ఇతర మైనారిటీ వర్గాల ప్రజలను ప్రజా ఉద్యమాల్లో బాగస్వామం చేసేలా క్రుషి చేయాలని సూచించారు. **ప్రజాసంఘాల బాధ్యతలు:** భారత రైతు కూలీ సంఘం (బి.ఆర్.సి.ఎస్స్), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా సిహెచ్ హరిబాబు, భారత కార్మక సంఘాల సమాఖ్య(శ్రామిక స్పందన) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా జె.రమేశ్, భారత ప్రగతిశీల యువజన సంఘం(ఐపివైఎల్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ గా పి.సురేష్, భారత అరుణో దయ సాంస్కృతిక సమాఖ్య(ఐఏసిఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ గా చల్లగాలి శ్రీనివాస్ వర్మ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. కమ్యూనిస్టు సత్యం, కొమ్ము ప్రసాద్, ఎం.శ్రీనివాస్ తదితరులు ఈపై సమావేశంలో పాల్గొన్నారు.

# అర్హుల గుర్తింపు సర్వే పకడ్బందీగా చేయాలి

- పొరపాట్లు జరగకుండా బాధ్యతాయుతంగా నిర్వహించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో సర్వే ఆకస్మిక తనిఖీ



**ఇల్లంతకుంట, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్న పథకాలకు అర్హుల గుర్తింపు కోసం సర్వేను పకడ్బందీగా చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో పాటు జంగారెడ్డి పల్లె, అనంతారంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్లకు స్వయంగా వెళ్లి పరిశీలించి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతు భరోసా పథకం పంపిణీ కోసం కొనసాగుతున్న సర్వేను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీ చేసేందుకు ఇప్పటికే కార్యాచరణ, ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఆయా పథకాలు సంబంధించి గ్రామాల్లో సర్వేను పొరపాట్లు జరగకుండా బాధ్యతాయుతంగా పకడ్బందీగా చేయాలని అర్హులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పి హెచ్ సి ని కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. నూతన దవాఖాన నిర్మించే దాకా ప్రజలకు ఇబ్బంది కలగకుండా వైద్య సేవలను స్థానిక పల్లె దవాఖానలో అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత,ఎంపీడీఓ శశి కళ, తహసిల్దార్ ఫరూఖీద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సూరి పోరాటపటిమ స్ఫూర్తిగా ప్రజా ఉద్యమాలు కొనసాగించాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

**కురవి, జనవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తను నమ్మిన సిద్ధాంతం తో చివరి వరకు పోరాట ప్రజా ఉద్యమాలు కొనసాగించిన సురేందర్ కుమార్ సూరి స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో సురేందర్ కుమార్ సూరి రెండవ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సురేందర్ కుమార్ చిన్ననాటి నుండే కమ్యూనిస్ట్ రాజకీయాలకు ఆకర్షితులై మూడు దశాబ్దాలుగా అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించి, పార్టీ విస్తరణకు కృషి చేసి, ఎన్ని ప్రలోభాలు, ఆటంకాలు వచ్చినా తుది శ్వాస వరకు పార్టీలోనే కొనసాగిన అంకిత భావం కల నాయకుడు అని కొనియాడారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ బుర్ర సమ్మయ్య తురక రమేష్ దొంతు రామ్మూర్తి కన్నే వెంకన్న దూదికట్ల సారయ్య బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు నిలిగొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ కురవి పట్టణ అధ్యక్షులు నారాయణ రాజేందర్ కుమార్,వేణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# జమ్మికుంటలో డప్పుల దండోరా ఫిబ్రవరి 7న వేయి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన...





**జమ్మికుంట, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సీవర్గీకరణఅమలుపరచాలని జమ్మికుంటలో డప్పుల దండోరా నిర్వహించారు. ఫిబ్రవరి7న హైదరాబాద్ లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనలో మద్దతుగా పాల్గొంటామని తెలంగాణ ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తెలిపారు.జమ్మికుంట పట్టణంలో జరిగిన కార్యక్రమం డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ మాదిగ అధ్యక్షత న జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నలిగంటి శరత్ మాదిగ మాట్లాడుతూ " అంబేద్కర్ ఆశయాల సాధనలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే ఏ కులానికి అన్యాయం జరగదు,జనాభా ప్రాతిపదికన ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు రిజర్వేషన్లు లభించి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ పోరాటం న్యాయమైంది కనుకనే సమాజం మొత్తం మద్దతుఇచ్చిందనిఅన్నారు.కానీ మాలలు తమకున్న రాజకీయ పలుకుబడితో ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి నేడుబలంగాప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆ అడ్డంకులను ఎదుర్కోవడానికి వెయ్యి గొంతులు - లక్ష డప్పులతో మండే మాదిగల గుండె చప్పుళ్ళను వినిపించడానికి శ్రీకారం చుట్టామని అన్నారు.మరొక్కసారి అన్ని సామాజిక వర్గాలలో ఉన్న కళా నేతలంతా ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మద్దతుగా నిలబడాలని అన్నారు.ఫిబ్రవరి 7 న జరుగు వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంలో కళానేతలు మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ న్యాయం కాబట్టే మొదటి నుండి %వీ=ాా% కు మద్దతు తెలుపుతున్నామని అన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి ఎంతటి బలమైన పాత్రని కళానేతలు పోషించారో అదే విధంగా ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని విజయానికి చేర్చడానికి కూడా అదే పాత్రను పోషిస్తామని అన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరొక్కసారి గజ్జె కట్టి గళం విప్పి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం నూతన పాటలను రూపొందించి ప్రజల్ని మరింత చైతన్యం చేస్తామని అన్నారు.అందులో భాగంగా వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని కళాకారులంతా పాల్గొంటామని తెలిపారు.

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**బెజ్జంకి, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** బెజ్జంకి మండలంలో శుక్రవారంనాడు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సుడిగాలి పర్యటన జరిపారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. చీలాపూర్ పల్లె, చీలాపూర్, గుండారం గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు, బెజ్జంకి, పోతారం గ్రామాల్లో అంగన్ వాడీ కేంద్ర భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు,అంగన్వాడీ భవన నిర్మాణ పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టామన్నారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఎఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, అలాగే పోతారం, చీలాపూర్ పల్లి, చీలాపూర్, గుండారం, బెజ్జంకి గ్రామాల పార్టీ అధ్యక్షులు కె. బాబు, కోటి, పి. ఉమేష్, పి. పోచయ్య, బి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు పథకాలపై జరుగుతున్న సర్వేను పకడ్బందీగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, జనవరి17(పి.సి.డబ్ల్యూ న్యూస్):** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించిన సర్వే జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి లోని ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టొప్పో, కె. వీరబ్రహ్మచారి జిల్లా అధికారులతో కలిసి జిల్లాలో నాలుగు పథకాలపై జరుగుతున్న ఫీల్డ్ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26నుంచి నాలుగు స్కీంలు అమలు చేయనున్న దృష్ట్యా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం..పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన, గ్రామసభల నిర్వహణ, అర్హుల జాబితా ఆమోదం లాంటి పనులు షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాలన్నారు. ఈనెల 16 నుంచి 20 వరకు గ్రామాల్లో నంబరు వారీగా సర్వే చేసి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను గుర్తించాలని అన్నారు. సర్వే నిర్వహణలో ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసి సర్వే నిర్వహణలో అలసత్వం చేయరాదన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలు గుర్తించి, రేషన్ కార్డులు మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో పారదర్శకంగా పాటించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు సర్వే కు సంబంధించిన రిపోర్ట్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని



అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణవేణి, జడ్పీ సీఈవో పురుషోత్తం, డి.ఆర్.డి.ఏ మధుసూదన రాజు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.పి.ఓ హరిప్రసాద్, డి.ఏ.ఓ వసంత, ఏ.డి.సర్వే ల్యాండ్ అధికారి నరసింహస్వామి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్,డి.ఎస్.ఓ ప్రేమ కుమార్, డి.ఎం.కృష్ణవేణి, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్ లు,ఎం.పి.డి.ఓ.లు, ఎం.పి.ఓ.లు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు కృషి చేయాలి

● జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్




**హనుమకొండ, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పథకాలు అర్హులైన షెడ్యూల్ కులాలకు చెందిన లబ్ధిదారులకు అందాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో షెడ్యూల్ కులాలకు అందిస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా పరిధిలోని మండలాలు, షెడ్యూల్ కులాల జనాభా, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, ప్రమోషన్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసిన రుణాలు, శిక్షణ కార్యక్రమాలు, దళిత బంధు, ఎస్సీ స్టడీ సర్కిల్ శిక్షణ కార్యక్రమాలు, సంక్షేమ హాస్టల్స్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం, వైద్య ఆరోగ్య, ఉపాధి హామీ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాలకు అందించే వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, తదితర అంశాల గురించి సంబంధిత శాఖల అధికారులు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ కు వివరించారు. సంబంధిత శాఖల అధికారులతో ఆయా పథకాల అమలు తీరుతెన్నుల గురించి సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలు చేస్తున్నారని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ మాట్లాడుతూ.. షెడ్యూల్ కులాలు అభివృద్ధి చెందే విధంగా రుణాలను అందించి ప్రోత్సహించాలన్నారు. సకాలంలో సబ్సిడీ రుణాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులకు సబ్సిడీ రుణాల మంజూరులో జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు. సబ్సిడీ రుణాలు సకాలంలో అందకపోవడం వలన షెడ్యూల్ కులాల లబ్ధిదారుల సిబిల్ స్కోర్ తగ్గిపోవడం జరుగుతుందని, ప్రభుత్వం, అధికారులు సబ్సిడీ రుణాలు సకాలంలో అందే విధంగా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని ఎంతమంది రైతులు జిల్లాలో సద్వినియోగం చేసుకుంటున్నారనే వివరాల జాబితాను తమకు సమర్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి క్షేత్రస్థాయిలో తెలియజేయాలన్నారు. ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కల్పనలో కూడా షెడ్యూల్డ్ కులాలకు రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగ అవకాశాలను కల్పించాలన్నారు. షెడ్యూల్డ్ కులాలలో ఔత్సహికులను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా అధికారులు ప్రోత్సహించాల న్నారు. పేద దళితులు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు అధికారులు తోడ్పాటు అందించాలన్నారు. న్యాయ విద్యను అభ్యసించే షెడ్యూల్డ్ కులాలకు చెందినవారికి ప్రభుత్వ సహాయం అందుతున్న విషయాన్ని పబ్లిసిటీ ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ బాబు మాట్లాడుతూ.. షెడ్యూల్ కులాలకు చెందిన వ్యక్తులు భూ, ఎస్సీ ఎస్టీ కేసుల, తదితర ఫిర్యాదులను జాతీయ ఎస్సీ కమిషన్ స్వీకరిస్తుందన్నారు. న్యాయపరమైన విశేష అధికారాలు జాతీయ ఎస్సీ కమిషన్ కు ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా సేవలందించే జాతీయ ఎస్సీ కమిషన్ లో తెలంగాణ నుంచి వడ్డేపల్లి రామచందర్ నియమితులు కావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను అర్హులైన షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. సమీక్ష సమావేశం అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సమావేశంలో జాతీయ షెడ్యూల్డ్ కులాల రీసెర్చ్ అధికారి వరప్రసాద్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఏసీపీలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందించాల్సిన పథకాలు సకాలంలో అందుతున్నాయా లేదా అనేది వివిధ శాఖల అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు షెడ్యూల్డ్ కులాలకు ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో అందుతున్నాయా లేదా అనేది తెలుసుకునేందుకు జిల్లాల వారీగా సమీక్ష సమావేశాలను నిర్వహించాలని ఆదేశించారని తెలిపారు. సంక్షేమ పథకాలు, కేంద్రం నుండి వచ్చే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, తదితర అంశాలను చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలో బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కు ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ ల్యాండ్ వేరే వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నా, సాదా బైనామా ద్వారా వేరే వ్యక్తులు చేయించుకున్నా అది చట్టబద్ధత కాదన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులే అసలైన హక్కుదారులు అని అన్నారు. ఇదే విషయాన్ని పోలీసు, రెవెన్యూ అధికారులకు తెలియజేసినట్లు చెప్పారు ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలన్నారు.

# క్రీడాకారులకు పోలీస్ క్రీడారుల క్రీడా ప్రదర్శన స్ఫూర్తిగా కావాలి

● వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





**హనుమకొండ, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న క్రీడల్లో రాణిస్తున్న పోలీసులు ఇతర క్రీడాకారులకు పోలీస్ క్రీడాకారులు క్రీడా ప్రదర్శన స్ఫూర్తిగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడవ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ 2025ను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. నేటి నుండి మూడు రోజుల పాటు హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న ఈ పోలీస్ క్రీడల్లో తోలి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ క్రీడాకారులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్‌ను నిర్వహించగా, క్రీడలు నిర్వహిస్తున్న మైదానంలో పోలీస్ కమిషనర్ క్రీడా జెండాను ఎగురవేయడంతో పాటు, అకాశంలోకి పావురాలను, బెలూన్లను ఎగురవేయడగా పోలీస్ క్రీడాకారులు తీసుకవచ్చిన క్రీడా జ్యోతిని పోలీస్ కమిషనర్‌కు అందజేసారు. ఈ క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా పురుషుల, మహిళలకు ఎర్పాటు చేసిన ఎనిమిది వందల మీటర్ల పరుగు పోటీలతో , వాలీబాల్ క్రీడలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ముందుగా ఈ క్రీడల్లో ఉత్సహంగా పాల్గోన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహణాధికారులను పోలీస్ కమిషనర్ అభినందనలు తెలుపుతూ మూడు రోజుల పాటు నిర్వహించే ఈ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు సంబంధించిన మూడు జోన్లతో పాటు మొత్తం ఆరు జట్లు 12 క్రీడాంశాల్లో పోలీస్ క్రీడాకారులు పోటీ పడుతారని. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గోనాల్సి వుంటుందని. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, మీరు క్రీడల్లో ప్రతిభ కనబరిచారో ముఖ్యమని. ఈ క్రీడల ద్వారా మీ శారీరక దారుఢ్యం పెరగడంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమములో డిసిపిలు రవీందర్,రాజమహేంద్రనాయక్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్, జనగామ ఏఎస్‌పి పండరీ చేతన్ నితిన్‌తో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, ఎస్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది ఈ క్రీడల్లో ఉత్సహంగా పాల్గోన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలు తప్పితే శిక్షలు తప్పవు

● రోడ్డు భద్రత వారోత్సవాల్లో బయ్యారం ఎస్ఐ తిరుపతి



**బయ్యారం,జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రోడ్డు భద్రత నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదాలకు ఆస్కారమే ఉండదని బయ్యారం ఎస్ఐ తిరుపతి అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలు పురస్కరించుకుని బయ్యారంలో డ్రైవర్లకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలనీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి రహదారి నిబంధనలు, ప్రమాదాలకు కారణాలు, నివారణపై అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణం అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ తప్పకుండ ధరించాలని, కారులో ప్రయాణం చేస్తున్నప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సెల్ ఫోన్ లో వచ్చే అనవసరమైన లింక్స్ ఓపెన్ చెయ్యొద్దని,ఎస్ఐ తిరుపతి వాహనదారులకు అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత్రికేయులందరికీ ఆరోగ్య భద్రత ఇవ్వాలి...

● విజయ్ కుమార్ నారమళ్ళ ఎంజెఎస్ఎస్ అధ్యక్షుడు..



**కరీంనగర్, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** జర్నలిజం ఒక బాధ్యత,నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల్ని ప్రభుత్వ అధికారులకు, ప్రజా నాయకులకు చేరవేసే ఒక సైనికుడు జర్నలిస్ట్. ఎలాంటి వేతనాలు లేకుండా,ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, తన వృత్తిని దైవంగా భావిస్తూ, కుటుంబాన్ని ప్రాణాల్ని కూడా లెక్కచేయకుండా ధైర్యంగా అవినీతిపరుల అక్రమాలని బయటపెట్టే ఒకే ఒక్క నిజమైన నాయకుడు జర్నలిస్ట్. అలాంటి నిజాయితీ గల వ్యక్తికి, ఈరోజు ఆరోగ్య భద్రత లేకుండా పోయింది. విధి నిర్వహణలో భాగంగా చాలామంది విలేకరులు, తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారు, కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి, రాజకీయ నాయకులు తమ చేసే కార్యక్రమాలను జర్నలిస్టుల సహాయంతో పత్రికల్లో, ప్రచారం చేసుకుంటూ ఉంటారు, అదే జర్నలిస్ట్ ఆపదలో ఉన్న, మరణించిన, ఆ కుటుంబాన్ని ఆదుకునే నాథుడే లేడు, ఆదుకోవడం పక్కన పెడితే కనీసం పరామర్శించే దిక్కులేదు. జర్నలిస్టుల పేరుతో ఎన్నో సంఘాలు ఉన్నప్పటికీ, చెట్టు పేరు చెప్పి ఫలాలు అమ్ముకున్నట్టు, వారి స్వప్రయోజనాల కోసమే సంఘం తప్ప, సంఘంలోని సభ్యుడికి ఏమైనా ఆపద వస్తే, ఆదుకోవాలనే ఆలోచన మిగతా పాత్రికేయులకు రాకపోవడం, బాధాకరం, సంఘాలు ఉన్నదే మనల్ని మనం ఆదుకోవడానికి, ఒకరికొకరు ధైర్యంగా ఉండనికి, కొంతమంది స్వార్థ పాత్రికేయుల కారణంగా మిగతా పాత్రికేయులకు, సంఘాల పైన నమ్మకం పోయినట్టుగా ఉంది. ఇకనైనా జర్నలిస్టు సంఘాలు ఒక తాటిపై వచ్చి ,రాష్ట్రంలో ఎవరికి అన్యాయం జరిగినా, తమ వంతుగా సహాయం చేస్తూ, ప్రభుత్వాన్ని ప్రజా నాయకుల దృష్టికి మన సమస్యలు తీసుకువెళ్లాలనీ, ప్రతి నెలలో ఒక పాత్రికేయుడు ప్రాణాల్ని కోల్పోతున్నాడు, స్పందించేవారు లేరు, కుటుంబాలకు భరోసా ఇచ్చేవారు లేరు, ప్రభుత్వం అలాగే ప్రజా నాయకులు విలేకరులకి ఆరోగ్య భద్రత ఇవ్వాలని విజయ్ కుమార్ నారమళ్ళ డిమాండ్ చేశారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ఇవ్వండి

● ఎంఐఎం నేతలను కోరిన సర్దార్ రవీందర్ సింగ్

**కరీంనగర్, జనవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ రాష్ట్ర నేత సర్దార్ రవీందర్ సింగ్, నగరంలో దారుస్సలాంలో, కరీంనగర్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని రవీందర్ సింగ్ కోరారు. ఈ నాలుగు జిల్లాల్లో అర్బన్ ఏరియాల్లో ఎంఐఎం పార్టీ బలంగా ఉందని, ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ పిలుపు మేరకు మైనార్టీ గ్రాడ్యుయేట్లు తనకు మెజార్టీగా అండగా ఉంటారని, మైనార్టీ వర్గం నుంచి ఉన్న తనకు ఎంఐఎం పార్టీ మద్దతు ఇస్తుందని సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు అంశం తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ చేతిలో ఉందని, తమ అధినేత దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్లి, ఆయన ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వమంటే వారికి ప్రకటిస్తామని గులాం అహ్మద్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, సుల్తానాబాద్ కౌన్సిలర్ గొట్టం మహేశ్, కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**బెజ్జంకి, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** బెజ్జంకి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చెశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అనారోగ్యాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం వంటిదన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరి చికిత్స చేయించుకున్న వారు నిర్ణీత గడువులోగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజారోగ్యంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, అందులో భాగంగానే ఆస్పత్రులలో మందులు అందుబాటులో ఉంచడమే కాకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు.

# మధ్యవర్తిత్వానికి న్యాయవాదుల నియామకం...



**కరీంనగర్, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కుటుంబ తగాదాలలో రాజీమార్గంతో కేసులు సత్వరం పరిష్కారం అయ్యేందుకు న్యాయవాదులు తుమ్మనపెల్లి లక్ష్మన్ రావు, శ్రీరాముల కిషన్, పెరుక రంగయ్య ను నియమించారు. ఈ మేరకు ముగ్గురు న్యాయవాదులు మీడి యేషన్లో శిక్షణ పొందారు. శుక్రవారము కరీంనగర్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమని న్యాయవాదులు కలిసి శిక్షణ వివరాలను వెల్లడించారు. సుప్రీంకోర్టు ఆదేశా లతో తెలంగాణ హైకోర్టు మీడియేషన్ ఆర్బిట్రేషన్ కేంద్రం ద్వారా హైదరాబా ద్లో ఐదురోజుల శిక్షణ తీసు కుని ఆమేరకు ధ్రువపత్రం అందుకున్నట్టు వివరించారు. కుటుంబ తగాదాలు, వివాదా లలో రాజీమార్గంలో ప్రయత్నించి కేసులు త్వరగా పరిష్కారం అయ్యేలా కృషిచేయాలని ప్రధాన న్యాయమూర్తి సూచించారని వారు వివరించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన శిక్ష తప్పదు: ఎస్సై దాసరి సుధాకర్




**టేకుమట్ల, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ రాఘవ రెడ్డి పేట బ్రిడ్జి మీద డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేయడం జరిగినది ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ ఎలాంటి వాహనాలు నడప రాదని, మైనర్ పిల్లలకు ఎలాంటి వాహనాలు నడపడానికి ఇవ్వకూడదని, ప్రతి వాహనానికి వెనకాల మరియు ముందు నెంబర్ ప్లేట్ ఉండాలని తెలియజేసినారు, నెంబర్ లేకుండా ఏ వాహనం నడిపిన, మైనర్ పిల్లలు వాహనాలు నడిపిన అట్టి వాహనాలు సీజ్ చేయబడతాయని ఎస్సై సుధాకర్ హెచ్చరించారు. హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య పాల్గొనడం జరిగింది.

# మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ మండల నాయకుల పరామర్శ

**టేకుమట్ల, జనవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం దుబ్యాల గ్రామంలో బీఎస్పీ నాయకులు సంగి రవి తండ్రి సంగీ రత్నం అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.అదే విధంగా అదే గ్రామానికి చెందిన బిళ్లకంటి.రమణమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల.రవి గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి.తిరుపతి మండల నాయకులు ఆది రఘు, బందెల .నరేష్, మారం లింగా రెడ్డి, ఉద్దామారి మహేష్,పొన్నం చెంద్రయ్య, గువ్వడి.లక్ష్మణ్,స్థానిక మాజీ సర్పంచ్ బిళ్ళకంటి ఉమేందర్ రావు,గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారి,స్థానిక నాయకులు బిల్లకంటి లక్ష్మణ్ రావు,గట్టు.రవి, గుండవెన. మొగిలి,బిక్కినేని రవీందర్ రావు, చెన్నూరు తిరుపతి కార్యకర్తలు పాల్గొన్నారు.



# షాది ఖానా పరిశుభ్రత ఈద్గా వరణములు చేతి పంపు బోరింగ్ గడ్డి పిచ్చి చెట్లను వెంటనే తొలగించండి

- మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అధ్యక్షులు జామే మసీద్ ఈద్గా ఖబరస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల తరఫున హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు రిప్రజెంటేషన్ ద్వారా విజ్ఞప్తి



**హుజూరాబాద్, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ పట్టణంలో ఉన్న ముస్లిం షాది ఖానా అవరణంలో ఉన్న తుమ్మ చెట్లను గడ్డిని జెసిబి ద్వారా వెంటనే పరిశుభ్రత చేయాలని అలాగే ఈద్గా ఆవరణములో తుమ్మ చెట్లను గడ్డిని వెంటనే పరిశుభ్రత చేయించాలని అలాగే ఈద్గా ఆవరణంలో ఉన్న చేతి పంపు బోరింగ్ రిపేర్ చేయుట గురించి శుక్రవారం రోజు సాయంత్రం హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కు హుజూరాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మజీద్ కమిటీ సభ్యులు మహమ్మద్ హబీబ్ మహమ్మద్ అంజా దౌ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ మహమ్మద్ ఫయాజుద్దీన్ మహమ్మద్ యాసిన్ ఖాన్ మహమ్మద్ రీసెట్ అలీ హర్షత్ ఆధ్వర్యంలో కలిసి హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య దృష్టికి గతంలో మున్సిపల్ కమిషనర్ కు ఇచ్చిన రిప్రజెంటేషన్ ల మీద ఏ చర్యలు తీసుకున్నారు అని అడగటంతో నిధులు లేక పనులు చేపట్టలేక పోయినామని చెప్పినారు అలా కాకుండా ఈద్గావరణంలో మెర్క్యురి దీపాలు న్యూ ఉస్మాన్ సెట్ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణంలో కూడా మెర్క్యురి లైట్లను వెంటనే పెట్టాలని పాత ఉస్మాన్సేట్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద నుండి కొత్త ఉస్మాన్ సేట్ షాపింగ్ కాంప్లెక్స్ వరకు వెంటనే మురికి కాలువ పనులను చేపట్టాలని హుజూరాబాద్ ముస్లిం షాది ఖానా ఆవరణంలో ఉన్న తుమ్మ చెట్లను గడ్డిని అన్నిటిని వెంటనే జెసిబి పెట్టి అంతట పరిశుభ్రత చేయాలని అలాగే ఈద్గా ఆవరణంలో ఉన్న చేతి పంపు బోరింగ్ రిపేరు వెంటనే చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు అలాగే ఈద్గా ఆవరణములో ఉన్న ముస్లిం కబ్రిస్తాన్ పరిశుభ్రత చేయాలని తుమ్మ చెట్లను ఇతర పిచ్చి చెట్లను మున్సిపల్ కార్మికులచే వెంటనే తొలగించి గడ్డి మందు పిచికారి చేయాలని హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తో పాటు ఏ ఈ కు హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రాస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ 2 రిప్రజెంటేషన్ కమిషనర్ సమ్మయ్యా కు అందించి ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# అశ్వారావుపేట మండలంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



**అశ్వరావుపేట,జనవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జా రే ఆదినారాయణ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈనెల 26 నుంచి ప్రభుత్వంఅందించే ఇందిరమ్మ ఆత్మీయభరోసా రైతుభరోసా ఆహారభద్రత కార్డులు ఇందిరమ్మఇండ్లు గురించి ప్రజలకు వివరించారు. 60 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాలు ప్రారంభించారు. 10 లక్షల వ్యయంతో నిర్మించబోయే బ్రిడ్జి నిర్మాణం5 లక్షలతో నిర్మించే కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కొత్తకావడ ి గుండ్ల గ్రామంలో స్థానికుల ఆధ్వర్యంలో నిర్వహించే వాలీబాల్ టోర్నమెంటును ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం టోర్నమెంట్ ను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువత చెడు వ్యసనాలు మత్తు పదార్థాలు మద్యపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు క్రీడలవల్ల శారీరక మానసిక ఉల్లాసంతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచే వారికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు.తల్లిదండ్రులు వారి పిల్లలు చెడుమార్గాల వైపువెళ్లకుండా పర్యవేక్షిస్తూ చక్కగా చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు.ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండని మైనర్లకు మోటార్ సైకిళ్ళు కొనిచ్చేముందు తల్లిదండ్రులు ఆలోచన చేయాలన్నారు రోడ్డు ప్రమాదం సంభవిస్తే అనుకోని అనార్థాలు జరుగుతాయని జాగ్రత్త వహించాలని విజ్ఞప్తి చేశారు.పర్యటనలో భాగంగా పలు గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ ఇంటింటి సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ నెల 26 నుంచి ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకం భూమిలేని కుటుంబాలకు సంవత్సరానికి 12,000 /-రైతు భరోసా పథకం. వ్యవసాయ భూములకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి సంవత్సరానికి 12,000 /-ఆహారభద్రత కార్డులుఅర్హత కలిగిన ప్రతిఒక్కరికీ నూతనంగా రేషన్ కార్డుల మంజూరుఇందిరమ్మ ఇండ్లుఅర్హులైన ప్రతి ఒక్కరికీ రాబోయే 4 సంవత్సరాలలో విడతల వారీగా ఇండ్ల నిర్మాణం ఒక్కొక్క కుటుంబానికి 5లక్షలతో పక్కా ఇళ్లు ఇచ్చే పథకాలు ప్రజలకు అందిస్తున్న తరుణంలో నాయకులు, కార్యకర్తలు,పార్టీఅభిమానులు ప్రజలమధ్యన ఉంటూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న పథకాలను వివరించాలన్నారు. కోయరంగాపురం గ్రామంలో 10 లక్షలతో నూతనంగా నిర్మించబోయే బ్రిడ్జ్ పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.అనంతారం గ్రామంలో 5 లక్షలతో నిర్మించే కల్వర్ట్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.వేదాంతపురం, కేశప్పగూడెం గుర్రాలచెరువు మూడు గ్రామపంచాయతీలకు ఎం ఎన్ ఆర్ ఈ జి ఎస్, నిధులు 60 లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాలను ప్రారంభోత్సవం చేశారు.మండలంలో అనారోగ్యంతో ఇబ్బంది పాడేవారికి ఇటీవల మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తుమ్మ జూపల్లి రమేశ్, సుంకపల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్ మండల అధికారులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లికి మందకృష్ణ మాదిగ రాక



**టేకుమట్ల, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు తెలియజేయునది ఏమనగా! వచ్చేనెల ఫిబ్రవరి 7వ తారీకు రోజున నిర్వహించ తలపెట్టిన లక్ష డబ్బులు వెయ్యి గొంతులు మహాసభకు సంబంధించి సన్నాహక సభను రేపు భూపాలపల్లిలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించడం జరుగుతుంది ఇట్టి సభకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌ. మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారు. కావున మండల ప్రజలు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్, ఎం ఎస్ పి కార్యకర్తలు మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు అభిమానులు వందలాదిగా తరలిరా వాలని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ తరపున విన్నవిస్తూ ప్రార్థిస్తున్నా...

# ఆత్మీయతకు ప్రతీక “కిన్నెర కుటుంబం”

- గొప్పగా కిన్నెర కుటుంబాల ఆత్మీయ కలయిక
- నాలుగు తరాలు ఒకేచోట కలిసిన వేళ
- కిన్నెర ఉద్యోగులు, మేధావులకు ఘన సన్మానం
- ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి 2000 మంది హాజరు



**ఖమ్మం, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఆత్మీయతకు ప్రతీక “కిన్నెర కుటుంబం”. 2 వేల మందితో కిన్నెర కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం ఖమ్మంలో ఘనంగా జరిగింది. ఖమ్మం నగరంలోని సూర్యదేవర ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కిన్నెర కుటుంబాలు నాలుగు తరాల వారు సుమారుగా 2000 మందితో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కిన్నెర కుటుంబ ఆత్మీయ సమ్మేళన కమిటీ అధ్యక్షులు కిన్నెర ప్రసాద్, ఉపాధ్యక్షులు కిన్నెర కుటుంబరావు, గౌరవ సలహాదారులు ఏఎస్ఐ కిన్నెర వెంకటేశ్వర్లు, కండక్టర్ కిన్నెర ఆనంద్, వెటర్నరీ డాక్టర్ కిన్నెర వెంకటేశ్వరరావు లతో పాటు కిన్నెర కుటుంబ సభ్యులు కిన్నెర కుటుంబ పేరుతో ఉన్న వారందరినీ ఒక వేదిక మీదికి తీసుకురావడానికి వారి కృషి ఎంతో అభినందనీయం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కిన్నెర కుటుంబాలలో విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, ఆర్థిక పరమైన విధానాలలో ఐకమత్యంతో ముందుకు సాగాలని, అందరూ సహకరించాలని కోరారు. కిన్నెర కుటుంబాలలోని ఉద్యోగులు, డాక్టర్లు, విద్యలో రాణిస్తున్న విద్యార్థులు, ముందుతరాల వృద్ధులను ఘనంగా ఆత్మీయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కొణిజర్ల కిన్నెర కుటుంబాల వారు కోలాట నృత్యాలతో అలరించారు. అలాగే గాయకులు వారి పాటలతో అందరిని మైమరిపించారు. కిన్నెర కుటుంబ సభ్యులు ఒకేచోట కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఇతరులకు ఆదర్శమని కొనియాడారు. నాలుగు తరాల వారు ఒకే ఇంటి పేరుతో ఉన్న కిన్నెర ఆత్మీయ సమ్మేళనాన్ని ఏకాభిప్రాయంతో మంచి కార్యక్రమని అభినందించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ వెంకటేశ్వరరావు కర్ర సాముతో అలరించారు. కిన్నెర ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించిన సభ్యులను ప్రతి ఒక్కరూ అభినందించారు. కళాకారులు పమ్మి రవి బృందం, ఓం బొమ్మెర ముత్యం, పాగి వెంకన్న, గోవింద గురవయ్య, పి. వీరబాబు లు వారి పాటలతో ఎంతో అలరింపజేశారు. ముఖ్య అతిథులుగా కిన్నెర కుటుంబానికి చెందిన అల్లుళ్ళు బొమ్మెర రామ్మూర్తి, కొత్తపల్లి గురు ప్రసాద్ లు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కిన్నెర ఆత్మీయ సమ్మేళనం కమిటీ సభ్యులు కుటుంబరావు, నాగేశ్వరరావు, రాము, ఆర్టీసీ ఆనందరావు, రమేష్, శ్రీనివాసరావు, ఏనుకూరు కుటుంబ సభ్యులు కిన్నెర రాములు, రాంబాబు, పాపారావు, మహిళా ప్రతినిధులు కరుణ, విజయ, ఝాన్సీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని సన్మానించిన టేకుమట్ల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు



**టేకుమట్ల, జనవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల స్థానిక పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐ గా దాసరి సుధాకర్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకులు కలిసి మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, మాజీ ఎంపీటీసీ ఆది రఘు, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బందెల నరేష్, మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్, పొన్నం చంద్రయ్య, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, చదువు మహేందర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మారం లింగారెడ్డి, టేకుమట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల స్వామి, గిరవెన భాస్కర్, పెర్కారి నర్సింగరావు, రామకృష్ణ గౌడ్, ప్రభాకర్ రావు, గువ్వాడి లక్ష్మణ్, మహేష్, రాజయ్య, మహేందర్ కట్ల శ్రీనివాస్, చిలుకాని శంకర్, నూనేటి కుమార్, పెసరు ప్రకాష్, మరియు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది

# లక్ష డప్పులు వేయి గొంతుకలు ఫిబ్రవరి 7న సభను విజయవంతం చేయండి

- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ

**చిట్యాల, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ జిల్లా చిట్యాల మండలం చల్లగ రీ గ గ్రామంలో నూతన గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశము చిట్యాల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొడ్డ శంకర్ మాది గఅధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7 హైదరాబాద్ లక్ష డబ్బులు వేయి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామము నుండి ప్రతి ఇంటి నుండి మాదిగ బిడ్డలు రక్త బాంధవులు డప్పు సంకన వేసుకొని ఫిబ్రవరి 7న చలో హైదరాబాదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను మాదిగ మేధావులు మాదిగ ఉద్యోగస్తులు ఉప కులాలు అందరూ డప్పు సంకన వేసుకొని రావాలని నేను మనవి చేస్తున్నాను ఏబిసిడి వర్గీకరణ కోసం 30 సంవత్సరాల నుండి ఏకాదాటిగా పోరాట యోధుడు ధీరుడు మందకృష్ణ నాయకత్వం రాబోయే తరంలో స్థిరస్థాయిగా భారతదేశంలో ఒక వెలుగు వెలగబోతున్న మందకృష్ణ మాదిగ నాయకత్వాన్ని మనమందరం బలపరుస్తాం ఈరోజు చల్లగరిగ గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి ఎమ్మెస్ ఎఫ్ గ్రామ కమిటీ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు జేరిపోతుల ఓదెలు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కట్టుకూరి మొగిలి నేచర్ సీనియర్ నాయకులు నోముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.చల్లగరిగ గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీఅధ్యక్షులుగా.. దూడపాక రాజు.ఉపాధ్యక్షులుగా.. కోడెపాక సంతోష్. ప్రధాన కార్యదర్శిగా. దూడపాక దివాకర్. కార్యదర్శి. రాజేందర్ సంయుక్త కార్యదర్శి.. ఓరుగంటి నగేష్.కోశాధికారి. సిరిపెల్లి శ్రావణ్నోముల రాజేందర్ప్రచార కార్యదర్శి. సోమి డి ప్రభుదాస్ గౌరవ అధ్యక్షులు. నోముల శివశంకర్ముఖ్య సలహాదారులు. సిరిపెల్లి సారయ్య నోముల రాజయ్య సోమిడ్డి మొగిలి మామిడి లింగయ్య ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడే వారికి అండగా ఎల్లప్పుడు నేనుంటా: ఎమ్మెల్యే జారె



**అశ్వరావుపేట,జనవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గం, అశ్వారావపేట,దమ్మపేట మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. అనంతారం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు కోల్పోయిన గడ్డం రాజులు ని పరామర్శించి ఆర్థికంగా సహాయం చేశారు. త్వరలో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి పంపించి మెరుగైన వైద్యం అందించి కృత్రిమ కాలు ఏర్పాటు చేయిస్తానని కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చారు. మల్లాయిగూడెం పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన సోడెం సూరప్ప చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.వినాయకపురం గ్రామంలో పెరాలసిస్తో బాధపడుతున్న జక్కుల జగదీష్ ని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.కేశప్పగూడెం గ్రామంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న తెల్లం దుర్గమ్మ ఆరోగ్య వివరాలు తెలుసుకొని ధైర్యంగా ఉండాలన్నారు. మెరుగైన వైద్యం ఉచితంగా అందించేందుకు ఏర్పాట్లు చేస్తానన్నారు.దమ్మపేట మండలం గుర్వాయిగూడెం గ్రామంలో గుండెపోటుతో మరణించిన డాన్స్ మాస్టర్ తామ తేజా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# కాంగ్రెస్ నాయకులు డిఎస్ కృష్ణను పరామర్శించిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్



**డోర్నకల్, జనవరి17(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం మల్కలపల్లి గ్రామానికి చెందిన డోర్నకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిఎస్ జగదీష్ అన్న డిఎస్ కృష్ణ మామ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి స్వగృహంలో పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ .వారి వెంట జిల్లా నాయకులు తాళ్లూరి గంగాధర్,డోర్నకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు డిఎస్ జగదీష్ నాయక్,మాజీ మండల అధ్యక్షులు బిక్న నాయక్,మల్కలపల్లీ మాజీ సర్పంచ్ రాము,జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ అభిలాష్,మైనారిటీ యూత్ ఉపఅధ్యక్షులు ఆశ్వక్,యూత్ ఉప అధ్యక్షులు శ్రీధర్, చిలుకోడు గౌడ సంఘం సర్పంచ్ మంద రామారావు,ఓబీసీ ఉప అధ్యక్షులు వంశి, డోర్నకల్ పట్టణ మాజీ వార్డ్ మెంబర్ పాషా,నాయకులు రవి,జని పాషా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ అంశాలపై జిల్లా కలెక్టర్‌తో చర్చించిన పడాల రాహుల్...



**కరీంనగర్ టౌన్, జనవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడల రాహుల్ తెలంగాణ రాష్ట్ర రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ గా నియమితులైన తరువాత నేడు మొదటి సారి జిల్లా కలెక్టర్ శ్రీమతి. పమేలా సత్పతిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా జాతీయ రోడ్ భద్రత వారోత్సవాలు గురించి, రవాణా శాఖకు సంబంధించిన పలు అంశాలు, ప్రోటోకాల్ అంశాలపై జిల్లా కలెక్టర్ తో పడాల రాహుల్ చర్చించడం జరిగింది.



# మానుకోట ఉద్యమకారుల గౌరవ యాత్రని జయప్రదం చేయండి

**ఖానాపూరం, జనవరి 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండలం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ నెల 19వ తేదిన మానుకోటలో జరిగే ఉద్యమకారుల ఆత్మ గౌరవ యాత్రని జయప్రధం చేయాలని ఖానాపురం మండలం ఉద్యమ కారుల ఫోరమ్ అధ్యక్షుడు శ్రీరాములు అధ్యక్షతన ఏర్పాటు చేయడం. ఈ సమావేశంలో ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శిప్రధాన కార్యదర్శి గాదె రాజు ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ కు అడ్డుపడిన సీమంధ్ర నాయకులని తెలంగాణ గడ్డ మీద కాలు పెడితే మానుకోట రాళ్ళ రుచి చూపించిన నాటి తెలంగాణ ఉద్యమ కారులు అంతా ఐక్యంగా ఆత్మగౌరవం,సంక్షేమం,కోసం మానుకోటకు తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ నెల 19వ తేదీ ఉదయం 10-00 గంటలకు అనంతారం వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మానుకోట లోని అమరవీరుల స్తూపం వరకు పాదయాత్ర జరుగును కావున పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమ కారులు హాజరు కాగలరు. 2001 నుండి 2014 వరకు జరిగిన మలి దశ ఉద్యమంలో ఉద్యమ నాయకుడు కెసిఆర్,మరియు కొదండ రామ్ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ రాష్టం కోసం ధర్నాలు,రాస్తారోకోలు,రైలు రోకోలు,నిరసన దీక్షలు,సాగర హారం,మిలియన్ మార్చ్,వంటావార్పు,సకల జనుల సమ్మె వంటి కార్యాక్రమాలు చేసి ఆర్ధికంగా,మానసీకంగా ఉద్యమం లో నష్టపోయామని ఉద్యమ నాయకుడు అని చెప్పుకొని గద్దెనెక్కిన కెసిఆర్ పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించి ఉద్యమ నాయకుల్ని విస్మరించి ఉద్యమ ద్రోహులని అందళం ఎక్కించి తెలంగాణ ఉద్యమకారులని మోసం చేసాడని అన్నారు 2023 కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో తెలంగాణ ఉద్యమ కారులకు 250 స్తలం తో పాటు డబల్ బెడ్ రూమ్ ఇల్లు మరియు ఉద్యమకారులకి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని,జార్కండ్ తరహాలో పెన్షన్ 25000 వేలు ఇస్తామని చెప్పడం జరిగింది. కావున ఇచ్చిన హామీని అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మరియు సహచర మంత్రి వర్యులని కోరారు.ఈ కార్యక్రమంలో( టీయు ఎఫ్ ) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యవర్గ సభ్యులు మరియు ఉద్యమకారులు పాల్గొన్నారు.





## గులాం అహ్మద్ హుస్సేన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మేయర్ సునీల్ రావు...

**కరీంనగర్, జనవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను, కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు, షా సాహబ్ మొహాల్ల పరిధి ఆమెర్ నగర్ లోని ఆయన నివాసంలో శుక్రవారం కలిశారు. గులాం అహ్మద్ హుస్సేన్ కుమారుడు సయ్యద్ ఇస్మాయిల్ హుస్సేన్ వివాహ వేడుక ఇటీవలే హైదరాబాద్ లో జరిగిన నేపథ్యంలో వివాహ వేడుకకు మేయర్ సునీల్ రావు అనివార్య కారణాలవల్ల హాజరు కాలేకపోయిన సందర్భంగా గులాం అహ్మద్ ను కలిసి మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. కాగా వివాహ వేడుకకు హాజరు కాలేకపోయిన ఎంఐఎం పార్టీ శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ, రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తదితరులు గులాం అహ్మద్ హుస్సేన్ కు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ వెంట 47వ డివిజన్ కార్పొరేటర్ షర్ఫుద్దీన్, కో ఆప్షన్ సభ్యురాలు రాఫియ సుల్తాన తదితరులు ఉన్నారు.

## రైతు భరోసాపై సర్వే కార్యక్రమం ప్రారంభం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్,మాదాపూర్,ఖాసీంపేట, గన్నేరువరం గ్రామాలలో రైతు భరోసా సర్వే కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు.రైతు భరోసా స్కీం లో భాగంగా సాగుకు యోగ్యం కానీ భూములు ఇల్లు,కాలనీలుగా మారినా భూములు, రోడ్లు,రియల్ ఎస్టేట్ లేఅవుట్, పరిశ్రమలకు, గోదాములకు, మైనింగ్‌కి వినియోగిస్తున్న భూములు. ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు. రాళ్లు రప్పలు గుట్టలతో నిండి సాగుకు అనువుగా లేని భూములు. సర్వే చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈనెల 16వ తేదీ నుండి 20 తేది వరకు సాగుకు యోగ్యం కానీ భూములను సర్వే చేసి,21,22 తేదీలలో సర్వే నంబర్లను ఫైనల్ చేసి గ్రామసభల్లో వెల్లడించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దర్ ఇప్ప నరేందర్, ఇంచార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్ , మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి ,ఏఈఓ ప్రశాంత్,సాయి కుమార్, అనూష, కీర్తి కుమారి,ఆర్ఐలు రజనీకాంత్ రెడ్డి, రాఘవేందర్, ఎంపీఎస్ఓ సాగర్, జూనియర్ అసిస్టెంట్ స్వప్న పాల్గొన్నారు.

## సురక్ష హాస్పటల్ కరీంనగర్ వారిచే ఉచిత వైద్యశిబిరం

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మరియు పరిసర ప్రాంత ప్రజలకు తేది 19-1-2025 ఆదివారం రోజున గన్నేరువరం. విజ్ఞాన్ హైస్కూల్ చావడి వద్ద ఉదయం 9-00గల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ ప్రొఫెసర్ డా,, చొక్కారపురాము M.S.Mch (USAIM )ORTHO .సురక్ష హాస్పిటల్ కరీంనగర్ వారిచే ఉచిత వైద్యశిబిరం నిర్వహించ బడును, ఈశిబిరం నందు కీళ్ళనొప్పులు ,నడుం నొప్పులు మెడనొప్పులు . కీళ్ళవాతం. తొంటినొప్పులు పోలియో,ఫ్రాక్చర్లు, వంకరకాళ్ళు,సయాటికా, స్పాండిలైటిస్,వంటి సమస్యలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వబడును. కావున ఇట్టి వైదశిబిరమును ప్రజలందరూ సద్వినియోగ పర్చుకో గకరని మా యొక్కమనవి. వివరాలకు సంప్రదించండి కరస్పాం డెంట్ విజ్ఞాన్ హైస్కూల్ బూర వెంకటేశ్వర్, భానుచైతన్య 9949443782 9030400664 8523882499

## ఓరియంట్ సిమెంట్ పర్మినెంట్ కార్మికుల ఎన్నికలకు రంగం సిద్ధం

- పచ్చ జెండా ఊపిన డిసిఎల్ ఏ.రాజేశ్వరమ్మ
- ఈనెల 28న గుర్తింపు సంఘం నాయకుల గుర్తుల వెల్లడి
- ఎన్నికలకు మేము సిద్ధమంటూ వెల్లడించిన నాయకులే సమావేశానికి గైరాజర్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారంలో పర్మినెంట్ కార్మికుల ఎన్నికలకు సిద్ధం చేసుకుంటున్న గుర్తింపు సంఘం నాయకులు. దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం నుండి ఆదిలాబాద్ లోని డిసిఎల్ కార్యాలయానికి వెళ్లి అధికారిని శంకరమ్మ ను శుక్రవారం కలిశారు గుర్తింపు సంఘం నాయకులు, కార్మికులు. ఆదిలాబాద్ లో శుక్రవారం జరగనున్న డీసీఎల్ సమావేశానికి మేము సిద్ధమని ముందుగా ప్రకటించిన ప్రస్తుతం ఉన్న గుర్తింపు సంఘం నాయకులు ఆదిలాబాద్ వెళ్లకుండా హాజరుకాని కార్మిక నాయకుల పై కార్మికులు మండిపడుతున్నారు. డీసీఎల్ సమావేశానికి వస్తానని ప్రకటించి రాకపోవడం ఎన్నికలను ఎలా ఆపాలని ఎత్తుగడలు వేస్తున్నట్లు ఈ విషయంపై దేవపూర్ కార్మికులు ఖండిస్తూ ఉన్నారు. ఓరియంట్ సిమెంట్ కర్మాగారంలో విధులు నిర్వహిస్తున్న పర్మినెంట్,కాంటాక్ట్ కార్మికులు ఎన్నికలు రాకుండా ఎవరు అడ్డుపడుతున్నారో మీకు అర్థమై ఉంటుంది . ఎన్నికలు జరిగి ఆరు సంవత్సరాలు అయినప్పటికీ ఎన్నికల ఊసే లేకపోవడం ఈ తేదీ వరకు ఇప్పటికే రెండుసార్లు ఎన్నికలు జరగాల్సి ఉండగా ఎన్నికల తేదీ వాయిదా పడటమే కాకుండా ఓరియంట్ యాజమాన్యంతో ప్రస్తుత కార్మిక నాయకులకు కుమ్మక్కై వారి పబ్బం గడుపుకుంటున్నారని స్థానికులు మండిపడుతున్నారు?డీసీఎల్ శంకరమ్మ ఇచ్చిన హామీ ప్రకారంగా ఈనెల 28 తేదీ గుర్తింపు సంఘం నాయకులకు గుర్తులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరిలో ఎన్నికల తేదీ ప్రకటిస్తామని అలాగే ఏ నాయకుడు ఏ తేదీన గేట్ మీటింగ్ జరుపుకోవాలని వెల్లడించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా కార్మికులు మేల్కొని కర్మాగారంలోని కార్మికులకు అన్ని రకాలుగా మేలు జరిగే గుర్తింపు సంఘం నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఏర్పడింది. కార్మికులారా ఏకంకండి, సరైన నాయకుడు ఎంచుకోండి అని పేర్కొంటున్న స్థానికులు.

## గ్యాస్ వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించాలి

- (ట్రాపో్స) సీనియర్ అధికారి కే కీర్తి




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి17(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇండేన్ డీలర్లు తమ గ్యాస్ వాడకందారులకు మెరుగైన సేవలు అఫ్ ఉంచాలి..ఇండియన్ కార్పోరేషన్ తెలంగాణా ఆంధ్ర (టాపో్స)విక్రయ విభాగం సీనియర్ అధికారిణి ..కె.కీర్తి.వంట గ్యాస్ వాడకందారలకు మరిన్ని సేవలు అందించడంలో ఇండేన్ గ్యాస్ డీలర్ల పాత్ర ప్రముఖంగా వుండాలని ఐఓసియల్ సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ విక్రయ అధికారిణి కె.కీర్తి కోరారు.కరీంనగర్ లోని కెయస్ వేడుకల మందిరంలో శుక్రవారంనాడు నిర్వహించిన కరీంనగర్ సేల్స్ ఏరియా1 ఇండేన్ గ్యాస్ డీలర్ల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రానున్న కాలంలో వంటగ్యాస్ వ్యాపారాన్ని ప్రవేట్ సంస్థలు చేపట్టె అవకాశాలు వున్నాయని వారికి దీటుగా కస్టమర్లకు సేవలందిస్తే మనం కస్టమర్లను కాపాడుకునేందుకు అవకాశం వుంటుందని తెలిపారు. ఇది ఒక్క ఐఓసియల్ కే కాక అన్ని కంపెనీలకు వర్తిస్తుందని తెలిపారు.గ్యాస్ వాడకందారులకు సిలిండర్లు అందించే సమయంలో ప్రీడెలివరి చెక్ (పిడిసి) డెలివరి సిబ్బంది నిర్వహించాలని ముఖ్యంగా సిలిండర్ సీల్ తొలగించడం వాల్వు వుండే ఓ రింగ్ గమనించడం, సిలిండర్ నాణ్యత,తూకం గమనించాలని కోరారు.ఐఓసియల్ నిర్వహించిన బేసిక్ సేఫ్టీ చెక్ ప్రాథమిక భద్రతా తనికీ కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి వారు వాడే గ్యాస్ కనెక్షన్లు పరిశీలించి భద్రతపై అవగాహన కల్పించేందుకు చొరవచూపామని తెలిపారు. ఇందులో గ్యాస్ లీకేజి సమయంలో 1906 టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదులు చేయడం,కాలం చెల్లిన సురక్ష రబ్బరు ట్యూబ్ మార్చడం,కస్టమర్ ఏ కంపనీకి చెందిన సిలిండర్, రెగ్యలేటర్ వాడుతున్నారో అవే కలిగి వుండాలని సూచించారు.ఐఓసియల్ కరీంనగర్ విక్రయ విభాగం1 అధికారి మిట్ట మహేశ్ మాట్లాడుతూ యిటీవల జరిగిన గ్యాస్ ప్రమాదాలకు కారణం నాణ్యత ప్రమాణాలను లేని రబ్బరు ట్యూబులు వాడడం,ఐదేళ్ల కాలపరిమితి దాటిన సురక్ష రబ్బరు ట్యూబులు వాడడం వల్లనే అని అందుకే పెట్రోలియం శాఖ గత ఎప్రిల్ నుండి ఉచితంగా ప్రాథమిక భద్రతా తనిఖీ బియస్సీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని ఇందులో గ్యాస్ పైపు నాణ్యత,గతంలో అందచేసిన సురక్ష రబ్బరు ట్యూబ్ కాలపరిమితి పరిశీలిండం,ఇతర భద్రత సూచనలు తెలియచేయడం జరిగిందని తెలిపారు.సీనియర్ యల్పీజి డీలర్,అంబుజా గ్యాస్ ఏజన్సీ అధినేత పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ గ్యాస్ ప్రమాదాలు కేవలం అవగాహన లోపం వల్ల జర్గుతున్నాయని కాబట్టి ప్రాథమిక భద్రతా అంశాలపై అవగాహన వుండాలని వీటిలో ముఖ్యంగా కిచన్ ప్లాట్ ఫాం,ప్రభుత్వం ఆమోదించిన గ్యాస్ ఉపకరణాలు వాడడం,సురక్ష రబ్బరు ట్యూబ్ కలిగి వుండడం, కిచెన్ వెంటిలేషన్,ఏదేని గ్యాస్ లీకేజి సమయంలో విద్యుత్ పరికరాలను వాడకపోవడం,విధిగా టోల్ ఫ్రీ నంబర్ 1906 సమాచారం యివ్వడం లాంటి చర్యలు చేపట్టాలని సూచించారు. వంటగ్యాస్ కస్టమర్లకు ప్రమాద బీమా వర్తిస్తుందని కాబట్టి ఆయిల్ కంపనీల నియమాలకు కట్టుబడి వుండాలని కోరారు.ఈ సమావేశంలో సీనియర్ డీలర్లు సుభాష్ రావు,రాధక్రిష్ణ,ప్రవీణ్,శ్రీధర్,గట్టు రాజయ్య,అమరీష్,రాము,హన్మంత్ పటేల్, వెంగళరావు,అజయ్,వెంకటేశ్వర రావు,నరేందర్,శ్రీరాజకుమార్,మోహిత్,మీరాబాయ్,గీత ప్రభుతులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఆర్టీసి డిపోలో జరిగిన జాతీయ భద్రత మాసోత్సవాలు - 2025

- రోడ్డు ప్రమాదాల నివారణపై ఆర్టీసి డ్రైవర్లకు, సిబ్బందికి అవగాహన



**జగిత్యాల, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్. పాల్గొన్న MVI రామారావు, జగిత్యాల డిపో మేనేజర్ జి సునీత . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ,ప్రతి ఆర్టీసి డ్రైవర్ చాలా ఏకగ్రత తో డ్రైవ్ చేయాలనీ కోరారు అలాగే సెల్ఫోన్ డ్రైవింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్, అలాగే బస్సు లో ఉన్న ప్రయాణికుల గురించి మరియు రోడ్డు పై ఉన్న పాదాచారుల గురించి ఆలోచిస్తూ డ్రైవ్ చేయాలనీ కోరారు. చిన్నపిల్లలకి బైక్లు ఇస్తే వాళ్లు చేసే ప్రమాదాల వల్ల వాళ్ళ తల్లిదండ్రులకు శిక్షలు, మరియు డ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తలు, మెలకువలు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డ్రైవర్లు గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించిన తపస్?



**జగిత్యాల, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ బలపరిచిని ముగ్గురు అభ్యర్థులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్?) మద్దతు ప్రకటించింది. శుక్రవారం హయత్? నగర్? లో తపస్? రాష్ట్ర కమిటి, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి హన్మంతరావు, నవాత్ సురేష్ లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి కరీంనగర్? - నిజామాబాద్? - మెదక్? - ఆదిలాబాద్? ఉపాధ్యాయ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, ఉమ్మడి కరీంనగర్? - నిజామాబాద్? - మెదక్? - ఆదిలాబాద్? పట్టభద్రుల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డి, ఉమ్మడి వరంగల్? - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తం రెడ్డి తపస్? సమావేశానికి హాజరై ఈ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశానికి బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్? రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తనను ఎమ్మెల్సీగా గెలిపించి ఉపాధ్యాయుల సమస్యలపై చట్టసభలో మాట్లాడేలా చేయడంలో తపస్? కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఇప్పుడు బీజేపీ బలపరిచిన ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా తపస్? రాష్ట్ర కమిటీ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో మాట్లాడి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సమావేశం లో అభ్యర్థులు మల్క కొమరయ్య, సీ. అంజిరెడ్డి, పులి సరోత్తం రెడ్డి, ఏబీఆర్?ఎస్?ఎం ప్రతినిధులు లక్ష్మణ్ జీ, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్రావు, రాష్ట్ర పదాధికారులు నరేందర్ రావు, పాపిరెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు బండి రమేష్, తెల్కలపల్లి పెంటయ్య, రామకృష్ణ రెడ్డి లు పాల్గొన్నారు.

## విపత్తును ఎదుర్కోవడంలో "ఆపద మిత్ర" వాలంటీర్లు ముందుండాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే విపత్తుల నుండి ప్రజలను రక్షించేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ వాలంటీర్లుగా ఆపదమిత్ర సేవ అందించేందుకు ముందుకు వచ్చిన వారికి 12 రోజులపాటు ఆపదమిత్ర శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ ముగింపు కార్యక్రమం శుక్రవారం కలెక్టరేట్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అవగాహన లేకపోవడం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రమాదాలు ఎదుర్కునేందుకు గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేసే ప్రభుత్వ రంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వాలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఫైర్, పోలీస్, పంచాయతీరాజ్, వైద్యశాఖ, పశుసంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పాము, కుక్క పాటు, అగ్నిప్రమాదం, సిపిఆర్, షాట్ సర్క్యూట్, వరదలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు.ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆపదమిత్ర శిక్షణ తీసుకున్న వారు ప్రమాదాల నివారణకు ముందుంటారని తెలిపారు. నైపుణ్యాలతో కూడిన ఆపదమిత్ర శిక్షణ వల్ల తమను రక్షించుకోవడంతో పాటు పది మంది ప్రాణాలు కాపాడగలరని పేర్కొన్నారు. శిక్షణకు హాజరైన వారు నేర్చుకున్న నైపుణ్యాలను, మెళకువలను మరో పదిమందికి నేర్పించాలని సూచించారు. ఆపద ఎప్పుడైనా రావచ్చని, ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఆపదమిత్రకు కలెక్టర్ హెల్మెట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, ఎస్.ఎఫ్.ఓ రాజ్ కుమార్, ఏఓ సుధాకర్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ ఫలితం ఒక కుటుంబానికే దక్కింది..!







**హనుమకొండ, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** అనేక మంది తమ సమయాన్ని, భవిష్యత్ ను కోల్పోయి తెలంగాణ ఉద్యమం చేస్తే వచ్చిన ఫలితం మాత్రం ఒక్క కుటుంబానికే దక్కిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేకడియం శ్రీహరి మండి పడ్డారు. హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో నిర్వహించిన పాటల పల్లకిలో 12గంటలు కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారులది ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. గత ప్రభుత్వంలో కళాకారులకు న్యాయం జరగలేదని నిజమైన, కష్టపడిన కళాకారులకు ఉద్యోగ అవకాశాలు రాలేదని అన్నారు. పాట లేకుండా ప్రజా ఉద్యమాల భావజాల వ్యాప్తి జరగదని అన్నారు. కళాకారుల ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేయాలనీ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభింఫస్తున్నట్లు తెలిపారు. ఉపన్యాసాల కన్న పాట బలమైందని, పాట ద్వారా కొన్ని లక్షల మందిని కదిలించవచ్చని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మీరందరు సారథిలో ఉద్యోగానికి అర్హులేనని అన్నారు. విప్లవ ఉద్యమం అయిన, సామాజిక ఉద్యమం అయిన, ప్రాంతీయ ఉద్యమం అయిన ఏ ఉద్యమం జరిగిన ఆ ఉద్యమం యొక్క స్ఫూర్తి, లక్ష్యం, ఉద్దేశ్యం ప్రజలలోకి వెళ్లాలంటే పాట ద్వారానే సాధ్యమని తెలిపారు. ప్రతీ ఒక్క కళాకారుడు ఊరు వాడ, తండాలు, గూడాలు తిరిగి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన ఘనత కళాకారులకే దక్కుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చింది ఒక్క కుటుంబం కోసమే అన్నట్లు గత 10ఏళ్ల పాలన జరిగిందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాటి నుండి అవినీతి, అక్రమాల ఆరోపణలు అన్ని కూడా కల్వకుంట్ల కుటుంబం చుట్టే తిరుగుగున్నాయని అన్నారు. బిడ్డ లిక్కర్ కేసులో ఇరుక్కుంటే కొడుకు రేసు కేసులో ఇరుక్కున్నాడని ఏద్దేవా చేశారు. ఆనాడు కళాకారులు చేసిన త్యాగాలను, సేవలను గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మీ ఆవేదనను, బాధను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. మీరు పడ్డ కష్టాలను, కోల్పోయిన సమయాన్ని, భవిష్యత్ ను ముఖ్యమంత్రికి వివరించి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని భరోసా కల్పించారు. కళాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయండి: కలెక్టర్ పమేలా సత్పతి

**● సింగాపూర్‌లో సర్వే పరిశీలన**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా పథకాలకు లబ్ధి దారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో జరుగుతున్న సర్వే ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల వివరాలు నమోదు చేయాలన్నారు.రేషన్ కార్డుల జారీకి సంబంధించి ఇంటింటికీ వెళ్లి కుటుంబ ఆర్థిక స్థితిగతులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం నిబంధనలు పాటించాలని సూచించారు. గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసి గ్రామసభలు నిర్వహించాలన్నారు.ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, డీడబ్ల్యూవో సబిత, తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో సునీత, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.**రైతు భరోసా సర్వే పరిశీలన..** హుజురాబాద్ మండలం బోర్నపల్లి శివారులో చేపట్టిన రైతు భరోసా సర్వేను కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. కేవలం సాగు చేస్తున్న భూములనే రైతు భరోసా కింద నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. వ్యవసాయేతర భూములు, ఇటుక బట్టీలు, కోళ్ల ఫారాలు ఉంటే వాటిని మినహాయించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమేష్ బాబు, తహసీల్దార్ కనకయ్య ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.





# తెల్ల రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, రైతు భరోసా ప్రకటించడం హర్షనీయం

**పరకాల, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి తెల్ల రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలు ప్రకటించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి మీయొక్క గ్రామంలో తెల్ల రేషన్ కార్డు కావాలని, గతంలో ప్రజా పాలన దరఖాస్తులో కోరిన వారి లిస్టుతో అధికారులు మీ గ్రామంలో, మీయొక్క వార్డులో ప్రతి ఇంటికి వస్తారు. కావున కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తప్పని సరిగా అధికారులకు సహకరించగలరు. ముఖ్యంగా లిస్టులో పేరు లేకుంటే నేరుగా గ్రామ సభలో అధికారులకు తెల్ల రేషన్ కార్డు కావాలని దరఖాస్తు చేసుకోవాలి ఇందుకు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు సంహరించాలని, మీయొక్క గ్రామంలో అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తప్పని సరిగా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంహరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో జనవరి 26 నుంచి మరో నాలుగు కొత్త పథకాలు అమలు. 1) అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు. 2) ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. 3) రైతు భరోసా పథకం. 4) ఇందిరా ఆత్మీయ భరోసా పథకం. ఏ పథకం ఐనా గ్రామంలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ముందుండి అర్హులందరికీ అందేలా చూడాలని కట్కూరి దేవేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# సీఎంఆర్ఎఫ్‌తో భరోసా: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్‌లో గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనారోగ్యంతో బాధపడుతూ, ప్రమాదాల్లో గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 90 లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 28,50,306/- ఆర్థిక సహాయం మంజూర అయింది.శుక్రవారం గంగాధర మండలం మధురా నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి , కంకణాల రాజగోపాల్ రెడ్డి ,బుర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాసరెడ్డి, తాళ్ల శ్రీనివాస్ ,కర్ర విద్యా సాగర్ రెడ్డి, సత్తు కనుకయ్య, రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ ,మధు, రుద్ర మల్లేశం, మహేష్, శంకర్, కొల ప్రభాకర్, గంగాధర సుదర్శన్,మ్యాక వినోద్, రెండ్ల రాజిరెడ్డి,



శ్రీధర్,ఆనంద్, ప్రభాకర్,వేముల అంజి , రోహిత్ రెడ్డి,కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం



**పరకాల, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల సబ్ డివిజన్ లో అసాంఘిక శక్తుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండడానికి, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా అదనపు సీసీ కెమెరాలు కీలకంగా మారనున్నాయి. ఆ దిశగా ఇప్పటికే 52 సిసి కెమెరాల నిఘా నేత్రాలతో పర్యవేక్షిస్తున్నారు. దీనిని మరింత పగడ్బందీగా అమలుపరిచేందుకు అత్యాధునిక సాంకేతికతతో కూడిన 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తున్నామని, దీనివలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షిస్తాయని పరకాల సిఐ క్రాంతికుమార్ తెలిపారు. నేరపరిశోధనలో సీసీ కెమెరాలు అత్యంత కీలకంగా పనిచేస్తాయని,పరకాల పట్టణాన్ని ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు గాని మత్తుపదార్థాలు, డ్రగ్స్ యువత చెడు మార్గం పోకుండా, పోలీసు నిఘానేత్రంలో 24 గంటలు ఈ సీసీ కెమెరాలు పనిచేస్తాయని, సీసీ కెమెరాల వల్ల కేసుల పరిష్కారం సులువు ఆవుతుందని, నేర శోధన, నేర నివారణకు ఎంతో తోడ్పడతాయని, ఎలాంటి సంఘటన జరిగిన వేగవంతంగా పరిశీలించేందుకు ఈ సీసీ కెమెరాలు ఎంతో దోహద పడతాయని సీఐ తెలిపారు. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలో సీసీ కెమెరాల ఫుటేజ్ వల్లనే వేగవంతంగా సమస్యలను పరిష్కరించినట్లు సీఐ తెలిపారు. ఏసిపి పర్యవేక్షణలో పరకాల సబ్ డివిజన్ లో శాంతి భద్రత పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్నామని వారు తెలిపారు.

## గుడుంబా నిర్మూలనకై ప్రత్యేక కార్యాచరణ



**పరకాల, జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ స్టేట్ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోఎఎక్సైజ్ అధికారులకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలుపరచుటకు ఆదేశించారు. కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించి తయారీదారులు అరెస్టు చేసి బైండవర్ చేయడం, నాటు సారాయి రవాణాకు ఉపయోగించే వాహనాలను సీజ్ చేయడం, వారు ఉపయోగించే మొబైల్స్ ను కూడా సీజ్ చేయడం, బైండవర్ అనంతరం కూడా రెండవసారి నాటు సారాయి తయారీ, రవాణా విక్రయ చేసిన యెడల వారిపై బ్రీచ్ కేసులు నమోదు చేసి రూ. 2 లక్షల జరిమానా లేదా సంవత్సరం పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని, పీడీ యాక్ట్ కేసు కూడా నమోదు చేయడం జరుగుతుందని ఎక్సైజ్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతన రేషన్ కార్డు సర్వే నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు...

**బెల్లంపల్లి,జనవరి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ 17వ వార్డులో ఈరోజు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు, బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య ఆధ్వర్యంలో వార్డు లో అభివృద్ధి పనుల మీద, నూతన రేషన్ కార్డు సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ఉదయ్ కిరణ్ మరియు ఖాన్ సమక్షంలో లబ్ధిదారుల ఇంటి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కాంగ్రెస్ నాయకులు కుడికాల శివ శంకర్, రేగుంట సమంత్, జంగపల్లి శ్రీనివాస్, నాతరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.